# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24, నవంబర్ 2023 | 16 పేజీలు


## ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీని పరిశీలించిన కలెక్టర్



16లో...

## చెల్లని కరెన్సీ నకిలీ నోటు కేసీఆర్..

# జేబులో పెట్టుకుంటే జైలుకే



**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హుజురాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేస్తాం**

**పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

2 లో..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చల్లని నకిలీనోటని, ఆ నోటును జేబులో పెట్టుకుంటే జైలుకు వెళ్లడం కాయమని రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా విజయభేరి సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన జనాన్ని చూసి, రెట్టింపు ఉత్సాహంతో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ పోరాటాల గడ్డ.. ఇక్కడి ఎర్ర జెండాలు ఎగిరిన నేల, తెలంగాణ ఉద్యమకారులను తయారుచేసిన హుజురాబాద్ ప్రాంతం ఎందరో యువకుల బలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బంగారు తెలంగాణగా పేరిట మారుస్తానంటూ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చాడని రేవంత్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు

# పకడ్బందీగా చేపట్టాలి



2 లో..

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**జిల్లా ఎస్పీతో కలిసి కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధలన మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పకడ్భందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేరు వేరుగా ఏర్పాటు చేస్తున్న సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ఎన్నికల కేంద్రాలను, పోలింగ్ తరువాత భద్రపరిచే ఈవిఎం స్ట్రాంగ్ రూంలను జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, ఇంచార్జి అదనపు కలెక్టర్ గౌతంరెడ్డిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

## బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో

# గందరగోళం



- ఐఎన్‌సీ సూచనలకు విరుద్ధంగా కేఎన్ఆర్ నిబంధనలు ఉన్నాయని ఆవేదన
- కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు విద్యార్థులు పలు అభ్యర్థనలు
- మేనేజన్‌మెంట్, కన్వీనర్ కోటాలకు ఒకే రకమైన నిబంధనలు ఇవ్వాలని వినతి
- మేనేజ్‌మెంట్ విభాగంలో 2వేల బీఎస్సీ (ఎన్) సీట్లు ఖాళీ

2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** బీఎస్సీ (నర్సింగ్) యొక్క అడ్మిషన్ నియమాలలో తీవ్ర గందరగోళం నెలకొంది. మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరిల రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను వర్తింపజేయాలని కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు బీఎస్సీ విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ

# సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త :** 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు.



2లో...

# చెల్లని కరెన్సీ నకిలీ నోటు కేసిఆర్.. జేబులో పెట్టుకుంటే జైలుకే







**మొదటి పేజి తురువాయి..**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ, పాలన కొనసాగిస్తున్నది కేసిఆర్ కుటుంబమని, అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురిచేసి, దొరలపాలనను కొనసాగిస్తున్నాడని ఆయన విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో దొరలపాలన పోవాలని, ప్రజాస్వామ్య పాలన రావాలని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయ్యాలని రేవంత్‌రెడ్డి సూచించారు. హుజురాబాద్ గడ్డమీద మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహరావుతో పాటు ఎందరో మహానీయులు పుట్టిన గడ్డ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పివి నర్సింహరావు పేరున హుజురాబాద్‌ను 13 మండలాలతో కూడిన ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని, ఆ బాధ్యత మీరు గెలిపించబోతున్న మీ ఎమ్మెల్యే ఒడితల ప్రణవ్‌బాబు చేతులమీదుగా శ్రీకారం చుట్టనున్నట్లు నియోజకవర్గ ఓటర్లకు టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి అభయం ఇచ్చారు. ఎమ్మెల్సీ పదవి కోసం, కమీషన్ల కోసం కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినవాళ్లు ఈ ప్రాంతంలో ఉన్నారని, ఎమ్మెల్యే పదవికంటే ఎమ్మెల్సీ పదవి పెద్దదని ఆ విషయాన్ని మరిచి, దొరగారి గడిలో గ్లాసులో మందు పోసి గ్లాస్‌లు కడుగుతున్నారని రేవంత్‌రెడ్డి పరోక్షంగా బిఆర్ఎస్ నాయకునిపై విరుచుకుపడ్డారు. ఆత్మ గౌరవం పేరిట ఈటల నయవంచన.. హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్‌ను ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఆత్మ గౌరవ పేరిట నయవంచనకు గురిచేసాడని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్న మూడు సంవత్సరాల నుండి నయాపైస తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పాపాన పోలేదని ఈటల రాజేందర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. హుజురాబాద్ అభివృద్ధిని మరిచి, గాలిలో తిరుగుతున్నాడని, అసమర్ధ నాయకుడని, ఆయన చురకలు అంటించారు. హుజురాబాద్ ప్రజలకు ఏమి చేయనోడు.. "కూట్లో రాయి తీయలేనివాడు.. ఎట్లో రాయి తీస్తానన్న చందంగా" హుజురాబాద్ ప్రజలను విడిచిపెట్టి గజ్వేల్‌లో పోటి చేయడం విడ్డూరంగా ఉందని రేవంత్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈటల రాజేందర్ సానుభూతి మాటలకు మరోసారి మోసపోవద్దని రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టాలని ఆయన కోరారు. హుజురాబాద్ ప్రజలు తమ ఓటు హక్కుతో కేసిఆర్‌కు గుణపాఠం చెప్పాలని ఆయన సూచించారు. హుజురాబాద్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురాలని ఈ ప్రాంతం కోసం తనతో పాటు ప్రొఫెసర్ కొదండరాం, బల్మూరి వెంకట్‌లు పార్టీ విస్తృతం కోసం ప్రణవ్‌బాబును గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు.

**ఈ ఎన్నికలు ఆషామాషి ఎన్నికలు కాదు..** కల్వకుంట్ల కుటుంబ రాచరిక పరిపాలన ఉండాలా..? వద్దా..? అనే అంశాన్ని ఈ నెల 30న తేల్చనున్న ఎన్నికలని, ఇవి ఆషామాషి ఎన్నికలు కాదని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పివి నర్సింహరావు అని, ఎం సత్యనారయణరావు, చొక్కారావు, శ్రీపాదరావు, దామోదర్‌రెడ్డి గొప్ప గొప్ప నాయకులు పాలించిన గడ్డ అన్నారు. ఈ సారి జరుగుతున్న ఎన్నికలలో కేసిఆర్ పాలనను బొందపెట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలన్నారు.

**ఇక్కడ కోవర్ట్ నాయకులు ఎక్కువ.. కేసిఆర్‌తో ఎక్కడ బెడిసికొట్టిందో..** పంపకాల కాడా వచ్చిందో..? స్థిరచరాస్తుల కాడా వచ్చిందో..? తెలియదు కానీ, కేసిఆర్‌తో యుద్ధం చేస్తున్నానంటూ కేంద్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గానికి ఎమైన నిదులు తెచ్చావా..? అని రేవంత్‌రెడ్డి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించారు. ఇంకొకడు "నమ్మి నానా పోస్తే... పుచ్చి బుర్రలు" అయిపోయినట్లు ఎమ్మెల్సీ పదవి కోసం, కమీషన్ల కోసం కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసాడని రేవంత్‌రెడ్డి తీవ్రంగా బిఆర్ఎస్ నేతపై తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ ఇద్దరు వ్యక్తులను చూసారు.. ఇప్పుడు ప్రజలు చేయవల్సింది. మచ్చలేని కుటుంబం నుండి వచ్చిన ఒడితల ప్రణవ్‌బాబు.. చేయి చాచినోళ్లకు సహాయం చేయడం కానీ, చేయిచాచడం ఆ వంశానికి లేదన్నారు. ప్రణవ్‌బాబు లాంటి యువకుడు రాష్ట్రంలో 30లక్షల మంది యువకులకు ఆదర్శమని, నిరుద్యోగులంతా అవినీతి ప్రభుత్వంపై సైనికుల మాధిరిగా తీరుగుబాటు చేసి, ఓటు హక్కుతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హుజురాబాద్‌లో ప్రణవ్‌బాబును ఎమ్మెల్యే గెలిపిస్తే పివిజిల్లా ఏర్పాటును నా బాధ్యతగా తీసుకుంటానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కొదండరాం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నర్సింహరావు, ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు నాగ మధుయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె సుగుణాకర్‌రెడ్డి, రాగి విజయ్‌కుమార్, టిపిసిసి కమిటీ సభ్యుడు దాసరి భూమయ్య, కర్ర భగవాన్‌రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, ఆరుకాల వీరేశలింగం, తౌటం రవీందర్, బాలసాని రమేష్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, కసుబోజుల వెంకన్న, సలీం, లతో పాటు వేలాది మంది జనం పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు కౌంటింగ్‌కు మధ్య సమయం తక్కువగా ఉన్నందున కౌంటింగ్‌కు సంబంధించి ఇంకా మిగిలిన ఏర్పాట్లను మిషన్ మోడ్‌లో పూర్తి చేయలన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు ఆయా ఏర్పాట్లు చేపట్టలన్నారు. అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండలన్నారు. ఈసిఐ సూచనల మేరకు కౌంటింగ్ హాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో ఆ విదంగా చేయలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అవుట్ ప్రకారం ఏర్పాట్లు కమ్యూనికేషన్ ప్లాన్ ఉండాలన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఒకవేళ ఇంటర్నెట్ పని చేయకపోతే సమాచారం అందివ్వడంలో ఆలస్యం కాకుండ ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబందనలు, అబ్జర్వర్‌లకు సంబంధించి చేసుకోవాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎలా చేయాలి ఆర్‌ఓల బాద్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాలు ఏర్పాటు, ఈవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు, భద్రత చర్యలు, వీడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, సిబ్బందికి బోజన సౌకర్యం తదితర విషయాలపై కలెక్టర్ అధికారులకు వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌంటింగ్ రూం, స్ట్రాంగ్ రూంల వద్ద ఎలా ఉండాలి సిసి కెమెరాలు ఏర్పాటు, వీడియో, పటిష్ట భద్రత చర్యలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఆయా నియోజకవర్గాలకు సంబందించి వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా కవరేజీ చేయాల్సిన విదానం, మీడియా సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూంల వద్ద పెండింగ్ పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ ఎన్నికల నిబందనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌంటింగన రోజు ఎలాంటి అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండ భద్రతా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాష్, సర్వేఅండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, డిపిఆర్‌ఓ దశరథం, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ
# సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజి తురువాయి..**

గురువారం హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గాలలో నిర్వహించిన హోం ఓటింగ్‌లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల సంఘం వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందని, అందులో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు వారి పోలింగ్ కేంద్రాల వరకు వెళ్ళి ఓటు వేయాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దకే ఎన్నికల అధికారులు వచ్చి వారి ఓటును తీసుకునే సౌలభ్యాన్ని కల్పించిందని పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఇతర దివ్యాంగులు, వృద్ధుల కొరకు వీల్ చైర్లను, ప్రత్యేక సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. మనం మన ఓటును సంపూర్ణంగా సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న ఏర్పాట్లను గమనించి, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం బోర్నపల్లి గ్రామం సైదాపూర్ రోడ్డులో ఉండే 80 సంవత్సరాల వర్ధినేని చిలుకమ్మ, మానకొండూర్ నియోజకవర్గం, శకరపట్నం మండలంలోని ఎర్రడపల్లి గ్రామానికి చెందిన 63 సంవత్సరాలు గల దివ్యాంగుడు అయిన తిరుపతిని హోం ఓటింగ్ కొరకు ధరఖాస్తులు చేసుకోగా వారి ఇళ్ళవద్దకు ఎన్నికల సిబ్బంది కలిసి స్వయంగా వెళ్ళి జిల్లా ఎన్నికల అధికారి హోం ఓటింగ్ ఏ విధంగా చేయాలనే విషయాన్నివివరించడంతో పాటు, ఓటు ప్రాధాన్యాన్ని వారికి, వారి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో ఎస్.రాజు, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపల్ నిర్మల, శంకరపట్నం తహసిల్దార్ అనుపమరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో
# గందరగోళం

**మొదటి పేజి తురువాయి..**

కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ ఈ నెల 22వ తేదీన టీఎస్ -ఎంసెట్ క్వాలిఫైడ్ విద్యార్థులు 0 శాతం పర్సంటైల్ సడలింపుతో కన్వీనర్ కేటగిరికి అర్హత కలిసూ్తా, మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్లకు అర్హత లేదని సర్క్యూలర్ జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులు నీట్ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ కలిగిన వారు మాత్రమే అర్హులని, అడ్మిషన్‌లు మొత్తం ప్రక్రియ తప్పనిసరిగా ఈ నెల 30 లోపు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ గతంలో ఈ నెల 20వ తేదీన ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ యొక్క నియమాలు, నిబంధనలతో బీఎస్సీ (ఎన్) కోసం విద్యార్థులను చేర్చుకోవడానికి అర్హత కలిపిస్తూ ఒక సర్క్యూలర్‌ను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు నూతనంగా ఈ నెల 22 నాడు ప్రవేశ పెట్టిన విధానం వలన 2వేల మంది మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులకు నష్టం కలిగిస్తుందని, ఈ విధానం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ సూచనలకు విరుద్ధంగా కేఎన్ఆర్ యూనివర్సిటీ ప్రవేశపెట్టిందని ఆవేదన చెందుతున్నారు. వారు బీఎస్సీ నర్సింగ్ విధానంను సవరించి ఒకే రకమైన నిబంధనలను మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరికి వర్తింపజేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలల్లో 6500 మంది విద్యార్థులతో బీఎస్సీ నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. అందులో 4500 సీట్లు కన్వీనర్ కోటా కింద, రూ.2వేల సీట్లు మేనేజర్‌మెంట్ కేటగిరి కింద ఉన్నాయి. యూనివర్సిటీ కన్వీనర్ కేటగిరికి 63వేల ర్యాంకుతో ఎంసెట్ పరీక్షను మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్‌ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టింది. క్వాలిఫైడ్ విద్యార్థులు అందుబాటులో లేకపోవడంతో 3500 సీట్లు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు, మేనేజ్‌మెంట్ సంఘం అభ్యర్థుల మేరకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నెల 6వ తేదీన ప్రవేశ పరీక్ష టీఎస్ -ఎంసెట్/ నీట్ 2023కు హాజరైన 0 పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్సీ (ఎన్) కోర్సులో అర్హతను సడలించారు. ఈ అర్హతను ఒకే రకంగా కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి వాళ్ళకు సమానంగా వర్తింప చేసి ఆదేశాలు జారీ చేసింది ఐఎన్‌సీ సూచనల ప్రకారం కేఎన్ఆర్ విశ్వవిద్యాలయం పూర్వపు నిబంధనలను సడలిస్తూ ఈ నెల 7వ తేదీన టీఎస్ - ఎంసెట్ 2023తో 0 శాతం పర్సంటైల్‌తో విద్యార్థులను బీఎస్సీ (ఎన్) కన్వీనర్ కేటగిరికి మాత్రమే ప్రవేశాన్ని అనుమతించారు. ఇప్పటి వరకు 3500ల మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాలేదని, ఈ నెల 30న అడ్మిషన్ పూర్తి చేయాల్సి ఉండగా గత 4 నెలల నుండి బీఎస్సీ (ఎన్) అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, కష్టాలను ఎదుర్కొంటున్నామని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఐఎన్‌సీ నిబంధనల ప్రకారం కన్వీనర్, మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను ప్రవేశపెట్టి న్యాయం చేయాలని ఈ విద్యా సంవత్సరాన్ని కాపాడాలని విద్యార్థులు కోరుతున్నారు.

# అనేక సంక్షేమ పథకాలను తెచ్చిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

**- కేసీఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్డిఐ కమిషనర్ డా.మహమ్మద్ అమీర్**

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలో దాసరి మనోహర్‌రెడ్డి

ని పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిపించాలని మద్దతుగా ఇంకోసారి తెలంగాణ ప్రభుత్వాన్ని కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడం కోసం మీ అందరి సహకారం కావాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన నాయకులు భారతదేశంలో ఇక్కడ జరిగిన అభివృద్ధి వేరే ఇతర రాష్ట్రంలో ఎక్కడ జరగలేదని,నెర్రెలు బారిన నేలను తడిపి,రైతులకు రైతుబంధు అందించి,మిషన్ భగీరథ లాంటి మంచినీటి పథకాలను తెచ్చి,ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ గెలిపించి,ఇలాంటి పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీ గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎంపిటిసిలు ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశం,బింగి రాజు,సంకెళ్ళ లక్ష్మీ నరసయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పోలగాని సతీష్,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి లాల్ మొహమ్మద్,మేర శ్రీను,కనకయ్య,ఆవుల ఐలయ్య, కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షులు అమరగాని శ్రీనివాస్,బండి రాజయ్య,వల్లె ప్రసాద్,ఎండి ఆసిఫ్,నిట్టు కొమురయ్య, చంద్రమౌళి,శాతాళ్ల కాంతయ్య,టిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాడు తండ్రి... నేడు తనయుడు


వీర్నపల్లి, ప్రభాతవార్త:



మూడు రోజుల వ్యవధిలో తండ్రి కుమారుల మరణంతో గురువారం వీర్నపల్లి మండలం భూక్యతండాలో విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన భూక్య శంకర్ రేణ దంపతులు కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. కుమారుడు లింగమూర్తి అనారోగానికి గురికాగా ఆసుపత్రిలో వైద్యానికి సుమారు 15 లక్షల వరకు అప్పు చేశారు. తిరిగి చెల్లించే స్తోమత లేక మూడు రోజుల క్రితం శంకర్(58) ఉరి వేసుకుని చనిపోయాడు. తండ్రి మృతి తట్టుకోలేక కుమారుడు లింగమూర్తి(35) గురువారం కుప్పకూలి హఠాన్మరణం చెందాడు. లింగమూర్తికి భార్య కవిత, కుమార్తె అశ్విని, కుమారుడు వంశీ ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచి గుగులోతు భారతి, భారాస మండల మాజీ అధ్యక్షుడు శ్రీరాం ప్రభుత్వాన్ని కోరారు.

## ధర్మపురి బ్రాహ్మణవీధిలోని ఓ ఇంట్లో చోరీయత్నం

ధర్మపురి,ప్రభాతవార్త :




ధర్మపురి మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో గురువారం ఉదయం గుర్తు తెలియని దుండగులు,ఓ ఇంట్లోకి చొరబడి చోరీ చేయడానికి యత్నించగా కుటుంబ సభ్యులు గమనించడంతో పారిపోయాడు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురిలోని కోనేరు సమీపంలో పెండ్యాల రవీందర్ తన కుటుంబ సభ్యులతో ఉంటుండగా,ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనేరు పక్కనే ఉన్న ఆలయంలో అభిషేకం కోసం వెళ్లాడు.తన భార్య రాజేశ్వరి ఇంటికి గొళ్లెం పెట్టి,పూల కోసం ఇంటి పక్కనే ఉన్నమరో ఇంట్లోకి వెళ్లింది.అంతలోపే గుర్తు తెలియని దుండగులు గొళ్లెం తీసుకొని ఇంట్లోకి ప్రవేశించి లోపలి వైపు గొళ్లెం పెట్టుకున్నారు.రాజేశ్వరి పూలు తీసుకొని రాగానే గొళ్లెం తీసి ఉన్న విషయాన్ని గమనించి,తలుపులు నెట్టగా లోపల వైపు గొళ్లెం ఉండడంతో దుండగులు ప్రవేశించినట్లు గమనించింది.వెంటనే కేకలు వేయడంతో చుట్టుప్రక్కన వారు వీరి ఇంటి వద్దకు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు.స్థానిక ఎస్సైలు దత్తాద్రి రామకృష్ణలు వెంటనే సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని తలుపులను తొలగించారు.అనంతరం ఇంట్లోకి వెళ్లితనిఖీ చేశారు.అంతకుముందు సదరు దుండగులు వెనకవైపు సందు నుండి దూకి వెళ్లినట్లు తెలుస్తుంది.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం అనంతపల్లె గ్రామానికి చెందిన బైరి బాబు (48) అనే యువకుడు గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాబు గతంలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించాడు. బాబు కూతురు డెలివరీ కాగా, భార్య లత కూతురు వద్దకు వేములవాడకు వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని చందుర్తి పోలీసులు సందర్శించి, శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్యలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## స్కూల్ వెళ్లాలని మందలించినందుకు విద్యార్థినీ ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని బిలాల్‌పురకు చెందిన షేక్ హైదర్-సుల్తానా బేగం దంపతుల కూతురు అసిన్ బేగం (14) పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. గత 5రోజులుగా స్కూల్‌కు అసిన్‌బేగం వెళ్లకపోవడంతో తల్లి సుల్తానా బేగం స్కూల్ వెళ్లమని మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థినీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతుని తండ్రి హైదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు.

## 8వ రోజు కొనసాగిన మండల పూజా మహాన్నదానం

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు మహాన్నదాన కార్యక్రమంలో దాతలుగా అల్లంకి రాజేశ్వర్, రాధిక దంపతుల కుమార్తె ఉషశ్రీ జన్మదిన వేడుక సందర్భంగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకాలు చేస్తూ పూలు, కుంకుమ, పసుపు, అగరత్తులతో జ్యోతి ప్రజల చేస్తూ నైవేద్యం సమర్పించారు. మాలదర స్వాములకు భక్తులకి ఘనంగా మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, శ్రీధర్, రాము, గోపి, లక్ష్మి ఆలయ బృందంతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ది గెలుపొందాలంటూ దుర్గామాత గుడిలో పూజలు

చెన్నారావుపేట, నవంబర్ 23. ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందాలంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పూజలు నిర్వహించారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో దుర్గామాత గుడివద్దకు చేరుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వ హించారు.


## అద్దంను తలపించే విధంగా కాల్వపెల్లిలో పనులు

**-రోడ్ల వెంబడి చెత్తా చెదారం తొలగింపు, దోమల మందు పిచికారి**

**-కాల్వపెల్లిలో ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు**

మేడారం, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన కాల్వపెల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి. చాలా కాలంగా కాల్వపెల్లిలో నెలకొన్న సమస్యలను అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోలేదు. దోమల బెడద, మురికి నీరు నిల్వ చేరడం దుర్వాసన వెదజల్లడం, చెత్తా చెదారం వంటి పనులతో ప్రజలు ఇబ్బందులు పడేది. ఈ మధ్య కాలంలో గ్రామపంచాయతీ అధికారులు కాల్వపెల్లిపై దృష్టి పెట్టారు. పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కూలీలు 10 రోజుల కాలంగా పనులు చేపట్టారు. గ్రామంలోని వీధి రోడ్ల వెంబడి చెత్తాచెదారం తొలగింపు, ట్రాక్టర్‌లతో రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిచెట్లను తొలగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్ల కింద వైపు గల మట్టిని కూడా చదును చేస్తున్నారు. ఎంపీవో శ్రీధర్‌రావు ఈ పనులను పరిశీలిస్తున్నారు. గ్రామం బాగోగులను ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకుని చేపట్టిన పనుల నివేదికను ఎప్పటికప్పుడు మండల కేంద్రంలోకి ఎంపీవో, జిల్లా కలెక్టర్ దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళ్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో గల రోడ్లు కళకళలాడుతున్నాయి. దీంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తాము చేపట్టిన పనులే దోహదపడతాయని పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో తెలిపారు. కాల్వపెల్లి గ్రామం ఒక అద్దం వలెనే మెరిసిపోయే విధంగా పనులు చేపట్టామని తెలిపారు.



## గూడూరులో

**ఓటరు అవగాహన ర్యాలీ**

గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం గూడూరులో సెర్ప్, డిఆర్‌డిఎల సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపిడిఓ రోజా రాణి ప్రారంభిం మాట్లాడుతూ.. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల అవగాహన కొరకు పలు నినాదాలతో ఉన్న ప్లకార్డులను ర్యాలీలో ప్రదర్శించారు

**Format C-1**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name and address of candidate: JUVVADI NARSINGA RAO**
**H.No.1-1-645, BeemuniDubba, Korutla- 505326.**
**Name of political party: INDIAN NATIONAL CONGRESS**
**Name of Election: GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
**Name of Constituency: 20- Korutla**

I.**JUVVADI NARSINGA RAO**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| S. No | Pending Criminal Cases | | | Details about cases of conviction of criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 1 | NIL | NIL | NIL | NIL | NIL |

**Sd/- JUVVADI NARSINGARAO, 20- Korutla**

# మాదిగలను ఓటు బ్యాంకు గానే చూస్తున్న బిజెపి

- బిఆర్ఎస్ పార్టీకే ఎమ్మార్పిఎస్ టిఎస్ మద్దతు
- కాంగ్రెస్,బిజెపి మాదిగలకు శాశ్వత శత్రువులు
- ఎమ్మార్పిఎస్ టిఎస్ ర్రాష కార్యదర్శి లింగంపెల్లి లక్ష్మణ్‌మాదిగ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చేస్తామంటూ మోసం చేసి వర్గీకరణ చేపట్టకుండా మాదిగ యువకుల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్‌పార్టీలకు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు ఒక్క ఓటు కూడా వేయకూడదని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపెల్లి లక్ష్మణ్ మాదిగ మాదిగ– మాదిగ ఉప కులాలకు పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 29 సంవత్స రాలుగా ఎమ్మా ర్పిఎస్ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్, బిజెపి ఓట్ల కోసం మాదిగలను వాడుకొని మోసం చేస్తు న్నాయని మండి పడ్డారు. గాంధీభవన్ ఆవరణలో మాదిగ బిడ్డలు సురేందర్, దామోదర్, మహేష్ మాదిగలు ఆత్మహత్య చేసుకున్న కాంగ్రెస్ మనసు కరగలేదని అటువంటి పార్టీలు మాదిగలకు శాశ్వత శత్రువు అనివారిని మాదిగలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మోసం చేసిందని, మాదిగల విశ్వరూప మహాసభ ప్రధానిమోడీ రాజకీయ ప్రసంగం తప్పా మాదిగల జాతి ప్రయోజనం కోసం సభలో మాట్లాడలేదని కమిటీల పేరుతో కాలయాపన ఎందుకు..? అని ప్రధాని హోదాలో మోడీ వర్గీకరణపై ఎందుకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని మండి పడ్డారు. కిషన్‌రెడ్డి, మందకృష్ణ కలిసి రాష్ట్రంలో ఆడుతున్న నాటకం అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు ఎక్కువయ్యా యని, అత్యాచారాలకు పాల్పడుతు న్నారన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని నమ్మొద్దని అన్నారు. మాదిగ అమరవీరులను గౌరవిస్తూ వారి కుటుంబాలను ఆదుకున్న కెసిఆర్‌కు ఎన్నికల్లో అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ శ్రీనివాస్, జగిత్యాల మండల అధ్యక్షులు మేడపట్ల చంద్రయ్య, సీనియర్ నాయకులు ఎలాగుర్తి లక్ష్మినారాయణ, యువకులు లక్ష్మణ్, వంశీ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బీజేపీ కౌన్సిలర్ ఆలేఖ్యమురళి భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ కౌన్సిలర్‌గా గెలిచినప్పటి నుండి వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యరి ్ధ ధర్మపురి అరవింద్ కనీసం ప్రజాప్రతినిధులను కూడా చూడకుంటా చులకనగా ప్రవర్తిస్తుండంతో పార్టీకి రాజీనామా చేస్తున ్నట్లు తెలిపారు.

## జాబితాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీమంత్రి

- జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గం జాబితాపూర్, ధర్మారం, గ్రామాలలో గురువారం ప్రచార నిమిత్తం మాజీ మంత్రి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ రాజేశంగౌడ్, సర్పంచ్లను మాజీ సర్పంచ్లను కార్యకర్తలను నాయకులను కలిసి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

## గ్రంథాలయ చైర్మన్‌గా పల్లె సురేష్

గంగారం, నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని కోమట ్లగూడెంలో కోదండరామాలయ కమిటి, జెడి షౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజి గ్రంథాలయ చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన పల్లె సురేష్‌ను నియమించారు. ఈ మేరకు చైర్మన్‌గా ఆయన భాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, బాదం రంజిత్, గుండురవి, రాజేష్, రాంచందర్, సైప రవి, ప్రతాపని సంతోష్, గిరిగాని రవి, కూనూరు అశోక్, గడ్డం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కనుక గౌతమ్ ఆధ్వర్యంలో 20మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులకు పతకాలు

కోరుట్ల, ప్రభాతవార్త



కరీంనగర్ లోని అంబేడ్కర్ స్టేడియంలో ఆల్ ఇండియా కరాటే చాంఫియన్ షిప్ సీఎస్‌కేఐ 2023 ఆధ్వ ర్యంలో ఈ నెల 17, 18,19వ తేదీల్లో కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభా గాల్లో పోటీలు జరి గాయి. ఈ పోటీల్లో స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇందూరి హర్షిత్ బంగారు పత కం, కుందారపు బం శిందర్ కాంస్య పత కాలు సాధించారు. కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్‌లు అభినందించారు.

# కోరుట్ల వార్త



## బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించండి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:





మండలంలోని కల్లూర్, మోహన్‌రావుపేట గ్రామాల్లో కోరుట్ల నియోజవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సతిమణి దీప్తి, సోదరి సమత ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాలెట్ నమూనాను ,ప్రభుత్వ పథకాలను అవగాహణ పరిచి కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్‌ని అఖండ మెజార్టీతో గెలిపించా లన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు వనతడుపుల అంజయ్య, సరికెల్లా మల్లారెడ్డి, ఉపసర్పంచ్ రాకేష్, ఎంపీటీసీ చెట్పెని లతరమేష్, మాజీ ఎంపీటీసీ దుంపేట రమేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి వేడుకలు

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌రాజ్, గాజెంగి అశోక్, సత్యనారాయణ, జోగ గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో బతుకమ్మల సందడి

గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల ప్రదర్శనల సందడి కూడా జోరుగా కనిపిస్తున్నది. కోలాటాలు, డప్పు నృత్యాల ద్వారా కూడా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు మండలంలోని గ్రామాల్లో ప్రచారం కోసం తిరుగుతున్నప్పుడు ఆ గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఈ ఏర్పాట్లు చేయడంలో పోటీ పడుతున్నారు. మొత్తానికి ఈ ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల పాత్ర ప్రాధాన్యత సంతరించుకుంటోంది.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి**
**- ఓయూ జెఎసి చైర్మన్ మందాల భాస్కర్,**
**శాతవాహన యూనివర్సిటి జెఎసి చైర్మన్,చెన్నమల్ల చైతన్య**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్‌వి రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు ఆధ్వర్యంలో ఓయూ జెఎసి చైర్మన్ మందాల భాస్కర్,శాతవాహన యూనివర్సిటి జెఎసి చైర్మన్,చెన్నమల్ల చైతన్య పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని బిఆర్ ఎస్‌పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌వీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి 40 సంవత్సరాలు పరిపాలించి జగిత్యాలకు ఎం చేయలేదని అందరికి తెలుసు,కేవలం వారి కుటుంబ సభ్యులకు మాత్రమే పరిపాలన కొనసాగించుకున్నారని అలాగే బిజెపి పార్టీ అభ్యర్థి బోగ శ్రావణి గురించి మాట్లాడుతూ మీకు రాజకీయం కంటే సినిమా రంగంలో అవకాశాలు కల్పించుకొని సినిమా నటిగా నటించుకొమ్మని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాయంలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.సిరిసిల్ల, సిద్ధిపేట్,గజ్వేల్‌లాగా జగిత్యాల తయారు అవుతుందని దానికి కారణం డా.సంజయ్‌కుమార్ అని అన్నారు.ఓయూ జెఎసి చైర్మన్ మందల బాస్కర్ మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతంను చూసినా ఉస్మానియా యూనివర్సిటి కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్రీకృతంగా ఉద్యమం చేసే సమయంలో వందలాది కేసులు పెట్టిన,జైలు జీవితాలను గడిపిన,ఈనాడు రాష్ట్రాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ స్పూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.ప్రస్తుతం వ్యవసాయ, విద్యా,వైద్య సాంకేతిక రంగాల్లో విప్ల వాత్మకమైనటువంటి మార్పులతోటి అజరామరంగా రాష్ట్రం విరాజిల్లుతున్నాయని అన్నారు. శాతవాహన యూనివర్సిటి స్టూడెంట్ లీడర్ జెఎసి చైర్మన్,చెన్నమల చైతన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జగిత్యాలను జిల్లాగా చేయడం,ఆధ్యాత్మిక క్షేత్రమైనటువంటి కొండగట్టుకు వంద కోట్లు కేటాయించడం,జిల్లాగా ప్రకటించడం, తదనంతరం అభివృద్ధి చెందడం మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం,ఇలా ఎన్నో కార్యక్రమాల తోటి జగిత్యాల అగ్రపథాన దూసుకుపోతుందని అన్నారు.ప్రతి ఒక్కరు బిఆర్ఎస్‌కు అండగా ఉండి మద్దతు తెలుపాలని డా.సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్,జెఎసి నాయకులు రాజశేఖర్,అశోక్,జగిత్యాల జిల్లా జెఎసి,బిఆర్ఎస్ నాయకులు దొంగరి ప్రణయ్ కుమార్,కొల్లూరి సంతోష్,కాయితి శివ,రాకం అమర్,పెండం సుమన్‌తేజ, శ్రీకాంత్,తమ్ముడి వెంకటసాయి, రాజనరేంధర్, కనుమల్ల నరేష్,కొల్లూరు రవి, పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం సులభతరం చేయాలి

**-వంద శాతం ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి : ఎస్టీయు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధానం సులభతరం చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్,జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.317జీవో ద్వారా ఈ జిల్లాకు వచ్చిన ఇతర జిల్లా,నియోజకవర్గాల చెందిన ఉద్యోగ ఉపాద్యాయులకు వేరు వేరు నియోజకవర్గాల్లో ఎలక్షన్ డ్యూటీ కేటాయించినందున వారు తమ ఓటు హక్కు వినియోగంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు.ఎక్కడైతే డ్యూటీ అలాట్ కాబడిన కేంద్రంలో,లేదా తమ స్వంత నియోజకవర్గంలో పోలింగ్ కంటే ముందే వినియోగించుకునేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.100 శాతం సిబ్బంది ఓటు హక్కు వినియోగించేలా అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా సత్యసాయి జయంతి

**శ్రీసత్యసాయి మందిరంలో**
**సామూహిక సత్యసాయి,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భగవాన్ సత్య సాయి 98వ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని సత్యసాయి మందిరంలో సామూహికంగా సత్యసాయి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలులో విశేష సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.సత్యసాయి జయంతి సందర్భంగా సత్యసాయి సభ్యులు భక్తులు ఉదయాత్ పురం నగర్ సంకీర్తన నిర్వహించారు.అలాగే ఉదయం టవర్ వద్ద అల్పాహార పంపిణీ,బీద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ,అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమల్ల లక్ష్మినారాయణ,కోటగిరి మహేంధర్,ఎర్ర సత్తయ్య,గుండ రాజశేఖర్,తాటిపర్తి దశరథరెడ్డి,తౌటు రామచంద్రం, చిటుమల్ల జయశ్రీ,బొడ్ల వసంత,బట్టు పద్మ,సామ రజిత,తాటిపర్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

**- ఎన్నారై బారాస వ్యవస్థాపకుడు అనిల్**

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర,టివి,థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్,ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం అనిల్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బారాసాపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ఐటీ రంగంలో దూసుకుపోతుందని అన్నారు.ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి, నోచుకోలేదని విమర్శించారు.ప్రస్తుతం హైదరాబాద్ అభివృద్ధిని చూసి సినీ స్టార్ రజనీకాంత్‌తో పాటు సన్నీ డియోల్ అభినందించాలని అన్నారు.ఐటీరంగంలో ఎంతోమందికి ఉద్యోగాలు లభించాయని,తిరిగి బారాసా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బిఆర్ఎస్‌యూకే శాఖ ప్రధాన కార్యదర్శి కడుదుల రత్నాకర్,బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్‌కుమార్,గొట్టెముక్కల సతీష్‌రెడ్డి,మధు యాదవ్,శానబోయిన రాజ్‌కుమార్‌ముదిరాజ్,సుభాష్,మ్యాక మారుతి,తేజ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి 50 మంది బీఆర్ఎస్‌లోకి చేరిక

ఏటూర్‌గాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మాజి వార్డు మెంబర్ వావిలాల ఎర్ర ముత్తయ్య కాంగ్రెస్ పార్టీని వీడి గురు వారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. వీరికి ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు (లక్ష్మణ్) వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. వలీ బాబా,ఖాజా పాషా, శివాలయం చైర్మన్ తాడూరి రఘు,సప్పిడి రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, లాలు తదితరులు పాల్గొన్నారు.

## విషుశర్మ దంపతులకు ఘనంగా సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఈనెల ప్రథ మారంబంలో పద్మనాయక కళ్యాణ మండపంలో,ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మ ఇటీవలి కాలంలో ఎక్కడ జరగని విధంగా అంగరంగ వైభవంగా,నిర్విఘ్నంగా శత చండీ యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మిగణేశ మందిరం నిర్వాహకులు,సత్సంగ్ సభ్యులు,మాతలు,యాగంలో సేవలందించిన కార్యకర్తలు విషుశర్మ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో కోటగిరి శ్రావణ్‌కుమార్,జిల్లా ప్రభాకర్,యాదగిరి మారుతిరావు,సామాజిక కార్యకర్త,తవుటు రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీలో చేరిన డీజిల్ ఆటో యూనియన్ కార్యదర్శి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ డీజిల్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌పార్టీలో చేరగా జిల్లా పార్టీ కార్యాలయంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్, ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్,పట్టణ పార్టీ కార్యదర్శి ప్రశాంతరావు, సీనియర్ నాయకులు నాచుపల్లి రెడ్డి,చంద పృత్వి,నిరంజన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్‌గా గజ్జెల స్వామి

పెగడపల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామిని నియమిస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి క్యాంపనింగ్ వర్కింగ్ ప్రెజిడెంట్ మహేష్ గౌడ్ గురువారం ఉత్వర్యులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి అన్ని విధాలా తోడు

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మైనార్టీలకు అన్ని విధాలుగా తోడుండి మైనార్టీల అభివృద్ధికి రాజీ లేకుండా పాటుపాడుతామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్సారెస్పి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదరించండి..అనురాగాన్ని పంచి ఎన్నికల్లో తన కొడుకు డా. కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే మీ ఋణం తీర్చుకునేందుకు షాదీఖానా పూర్తి చేయిస్తామన్నారు. ఉర్దూ మీడియం పాఠశాల అతితొందరలో పూర్తి చేయిస్తామన్నారు. మహిళలకు కటాఫ్ లేకుండా పెన్షన్ ఇప్పిస్తామన్నారు. గృహలక్ష్మి సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రతి ఇంటికి రేషన్‌కార్డు ఉన్నవారికి భీమా చేయించనున్నట్లు తెలిపారు. షాదీ ముబా రక్, ఇమామ్‌లకు నిధులు అందజేస్తామన్నారు. వైద్యుడిగా ఉన్న నా కొడుకు మీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్య సంరక్షణకు అన్ని విధాలుగా కాపాడుతాడని తెలిపారు. పిలల్లకు ఉచిత విద్య, వికలాంగుల పెన్షన్, మహిళలకు పెన్షన్, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందించనున్నట్లు తెలిపారు. 50సం.ల నుండి కాంగ్రెస్ చేసింది ఏమి లేదని కెసిఆర్ ప్రభుత్వం కేవలం తొమ్మిదన్నర సం.ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన, కల్వ కుంట్ల దీప్తి, కౌన్సిలర్ మన్నెఖాన్, బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకులు ఖుతుబోద్దిన్, జావిద్, ఆలీం, జావిద్ జియాలు, మైనార్టీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# జువ్వాడి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఆయా పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా బిజెపి నుండి ఆరేళ్ళ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కంది రవీంధర్‌రెడ్డి, అబ్బూరి లక్ష్మణ్, ఆరెళ్ళ రాము, మామిడి నరేంధర్‌లు, టిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి మరో 20 మందితో కలిసి కాంగ్రెస్‌లో చేరగా వారికి జువ్వాడి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే తన ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించి నటువంటి ఆరు గ్యారంటీల స్కీంను తక్షణమే అమలు చేస్తామని అందులో భాగంగా సమీపంలోని ముత్యంపేట నిజాం షుగర్ ప్యాక్టరీని ఆరు నెలల్లోపే తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడకుంట్ల సాయి, మాజీ సర్పంచ్ పూదరి నర్సగౌడ్, మాజీ సిడిసి చైర్మెన్ కంది బుచ్చిరెడ్డి, లక్ష్మినారాయణగౌడ్, తదితరుల పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోరుకంటి చందర్ గెలుపు కోసం ప్రచారం

పాలకుర్తి, ప్రభాతవార్త.

కోరుకంటి చందర్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం సాగుతోంది. బసంతనగర్‌లో కట్టెకోల వేణుగోపాల్ రావు గడప గడపకు ప్రచారం నిర్వహిస్తుండగా, కో ఆప్షన్ మెంబర్ ఎండి. సర్వర్ మైనార్టీల ఓట్ల కోసం గడప గడపకు ప్రచారాన్ని చేపట్టారు. సర్వర్ పాషా మైనారిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు హసీనాతో కలిసి గురువారం గుడిపల్లి, జయ్యారం గ్రామాల్లో మైనారిటీల గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ప్రచారాన్ని చేపట్టారు. అలాగే తాజాగా బిఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ సర్వర్ పాషా హసీనా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బసంతనగర్‌లో సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, గడప గడపకు ప్రచారాన్ని, అటు రాం నగర్‌తోపాటు కంపెనీ క్వార్టర్స్‌లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. కోరుకంటి చందర్ గెలిస్తే మండలంలో జరిగే అభివృద్ధిని వివరిస్తూ వారు ప్రచారాన్ని సాగిస్తున్నారు. వేణుగోపాల్ రావు ప్రచారంలో మహేందర్, ముత్యం సంతోష్, గద్వాల నరేష్‌తోపాటు పలువురు బిఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రచారాన్ని సాగిస్తున్నారు.




# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- శ్రీధర్‌బాబుకు గెలుపునకు మద్ధతు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అల్లం లక్ష్మి రాజ్యం, తీర్థాల స్వామి, జాగరి పర్వతాలు గురువారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీధర్‌బాబు సమక్షంలో వారు పార్టీలో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు గెలుపు కోసం మద్ధతు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, కాంగ్రెస్ నాయకులు వేల్పుల రమేష్, బగ్గని శ్రీనివాస్, చింతం అంజి తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## బిఆర్‌ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు. ఇట్టి చేరికలను చూస్తూ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌద్రం పుస్తకావిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన తెలంగాణ యాస భాషల సాహిత్యం కలిగిన రౌద్రం పుస్తకాలను గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ప్రముఖ విద్యావేత్త ఎన్ ఏసుదాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసుదాసు, జింక మల్లేశం, పడాల శ్రీనివాస్ గౌడ్ రౌద్రం పుస్తకాలను విడుదల చేశారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రొఫెసర్ నతానీయల్, ప్రముఖ వక్తలు ఎ.రాజయ్య, బండ శ్రీనివాస్, మార్వడి సుదర్శన్, కర్రె రవీందర్, ఎక్కిరాల రాజు, హరిబాబు, బి.శంకర్ ప్రసంగించారు. పుస్తక రచయిత ప్రొఫెసర్ ఏకు తిరుపతిని పలువురు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో హరిబాబు, భాస్కర్, శంకర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖానాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం సీఈవో అంజనేయులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని, తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, వినయ్, వీరేష్, హమాలీలు దేవా, కుమార్, లింగయ్య, రూప్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులకు జరిమానా

**- సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త ః

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులపై జరిమానా విధించినట్లు సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి తెలిపారు. ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్, అనంతారం గ్రామానికి చెందిన తీగల కనుకయ్యలకు ఒక్కొక్కరికి బైండోవర్లో సూచించిన జరిమానా ప్రకారం 30 వేలు విధించడం జరిగిందని తెలిపారు. శ్రీనివాస్, కనుకయ్యలు నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని, రెండు నెలల క్రితం రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా వీరిద్దని ఇల్లంతకుంట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింద న్నారు. ఆరు నెలలలోపు మళ్ళీ అక్ర మంగా



బెల్ట్‌షాప్ నడు పుతూ మద్యం విక్ర యాలు చేస్తే అందులో నిర్ణయించిన మూరిటి మొత్తం 30 వేల రూపా యల జరిమానా పూచీకతో బైండోవర్ చేయడం జరిగిందన్నారు. శ్రీనివాస్, కనుకయ్యలు బైండోవర్ అయినప్పటికి నిబంధనలకు విరుద్ధంగా మళ్ళీ బెల్ట్‌షాపు నిర్వహించి అక్రమంగా అమ్మడం జరుగడంతో ఇల్లంతకుంట తహసీల్దార్ తదుపరి చర్యలు తీసుకొమ్మని కోరగా జరిమానా విధించినట్లు డిఎస్పీ తెలిపారు. త్వరలో జరిగే ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని సిరిసిల్ల సబ్ డివిజన్ పరి ధిలో నేరచరిత, ఎన్నికల సమ యంలో శాంతి భద్రతలకు విఘాతం కలి గించే వ్యక్తులను, మరి కొంత మందిని ముందస్తు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుత వాతవరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని డిఎస్పీ కోరారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మితే నల్ల బంగారపు గనులకు చీకటి రోజులు వస్తాయి

**- సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ నుంచి తాత్కలికంగా కెసిఆర్ కాపాడారు**
**- సిఐఎల్ కంటే సింగరేణి కార్మికులే అదనపు ప్రయోజనాలు పొందుతున్నారు**
**- సిఎం కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితే కార్మికులకు మరింత ప్రయోజనం**
**- విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ కార్మికులకు పిలుపు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మితే సింగరేణి సంస్థ మరోసారి చీకటి మయం అవుతుందని, గడ్డు పరిస్థితులు వస్తాయని బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ కార్మికులను హెచ్చరించారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే మరోసారి మోసపోయి కార్మికులు తీవ్ర నష్టాల పాలవుతారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గోదావరిఖని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో గురువారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం, నేరంద్ర మోడీ సర్కారు ప్రైవేటీకరణ చేయాలని బహిరంగ వేలంకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో తాత్కలికంగా ఆగిందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో మరింత గుండె కాయ లాంటి నాలుగు ప్రాజెక్టలను బహిరంగ వ్యక్తులకు అంట గట్టేందుకు కేంద్ర ప్రభుత్వ కుట్రలు పన్నితే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వం కుట్రలను సాగని వ్వలేదని ఆయన అన్నారు. కెసిఆర్ పిలుపు మేరకు సింగరేణి సంస్థలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో మూడు రోజుల పాటు 72గంటలు నిరవధికంగా సమ్మె ద్వారా కార్మికులు నిరసన తెలియ జేయడంతో నరేంద్ర మోడీ ఆ ప్రతిపాదనలను పక్కకు పెట్టారని ఆయన తెలిపారు. కార్మికుల మీద మమకారంతో కార్మికుల పక్షపాతిగా ఉన్న సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో దాదాపు 80శాతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కోల్ ఇండియా సంస్థలో కార్మికులకు లేని సౌకర్యాలు అనేకం సింగేణి కార్మికులు పొందుతున్నారని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికులకు ఏ సంస్థలో లేని విధంగా లాభాల వాటాను కూడా అధికంగా పెంచారని ఆయన తెలిపారు. 1999 నుంచి లాభాల గడిస్తున్న సింగరేణి సంస్థ కేవలం పది శాతం మాత్రమే నికర లాభాల నుంచి కేటాయించే సాంప్రదాయం కాంగ్రెస్ పాలన 2014 వరకు కేవలం 6శాతం పెంచి 16శాతంకే పరిమితం చేసిందని, తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో 32శాతంకు పెంచారని ఆయన తెలిపారు. కార్మికులకు అదనపు డిమాండ్లను అనేకం ఇచ్చారని, ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి ప్రారంభించారని, బోర్డుల మెడికల్ ఇన్‌వాలిడేషన్ చేస్తూ దాదాపు 15వేల మంది కార్మికులను నూతనంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని, సిఎం ఉదారత్వాన్ని ఆయన తెలిపారు. అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైతే వారి తల్లిదండ్రులకు సైతం హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో ఉన్నత చికిత్స ను అందిస్తున్నారని, ఇదంతా టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత చొరవ వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి ఇల్లందు, పిన పాక వరకు కార్మికులందరూ బిఆర్ఎస్ నాయకులకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కోల్‌బెల్ట్ ఏరియాలోని నియోజక వర్గాలలో కార్మికులు, కార్మికుల కుటుంబీకుల ప్రభావం అధికంగా ఉంటుందని, మనకు ప్రయోజనాలు చేకూరుస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తప్పనిసరిగా ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి అయితే హ్యాట్రిక్ సాధించిన ఘనత సింగరేణి కార్మికులకే దక్కుతుందని, దీని కోసం కార్మికులంతా కృత నిశ్చయంతో పని చేయాలని, కెసిఆర్‌ను ముఖ్యమంత్రిచేయాలని, స్థానిక రామగుండం నుంచి కోరుకంటి చందర్‌ను రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఒక కార్మికుని కుటుంబం నుంచి వచ్చిన కోరుకంటి చందర్‌కు కార్మికుల కష్టసుఖాలు తెలుసునని, ఆయన అందరికి అందుబాటులో ఉంటున్నారని, మరోసారి చందర్‌ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను గెలిపించాలని, మరోసారి కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్యేగా పట్టం కట్టాలని కార్మికులను వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు శ్యాంసన్, నూనె కొంరయ్య, జావిద్ పాషా, మాదాసు రామ్మూర్తి తదితరులున్నారు.

## ప్రమాద కరంగా రోడ్డు

మేడారం, ప్రభాతవార్త :

వామ్మో .. జలగలంచ రోడ్డునా .. ఎంత ప్రమాదకరంగా ఉందో అని ప్రయాణికులు భయపడుతున్నారు. వాహనంలో ప్రయాణించి వాగు దగ్గరకు వెళ్లగానే పెద్ద గొయ్యి ఉంటుంది. దాని లోపలికి దిగి పైకి ఎక్కితేనే సురక్షితంగా బయటకు వస్తాం. జలగలంచ వంతెనపై ఈ విధంగా ప్రయాణం సాగుతుంది. వేగంగా వెళితే గోతిలో పడితే బొక్కలన్ని విరిగి వాహనం ఎగిరి పడుతుంది. వందలాది ఇసుక లారీలు అధిక లోడ్‌తో ఈ రోడ్డు నుండి వెళ్తున్నాయి. దీంతో రోడ్డు ధ్వంసం కావడం వాగులపై వంతెనలు కూలడం జరుగుతున్నాయి. ఈ క్రమంలో జలగలంచ వంతెన కూడా ప్రమాదకరంగా మారింది. ఎన్నో ఇసుక లారీలు, ఇక్కడ బోల్తా పడ్డాయి. గంటల తరబడి అడవిలో వాహనాలు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. హైవే రోడ్డుపై ములుగు నుండి నుండి ప్రయాణించింది ఒక భాగమైతే జలగలంచ వాగు వద్దకు రాగానే అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని దాటాల్సి వస్తుంది. భద్రాచలం వైపు నుండి వెంకటాపురం, ఛత్తీస్‌ఘడ్ మీదుగా పొరుగు రాష్ట్రాలకు చెందిన వందలాది మంది పర్యాటకులు సెలవు దినాల్లో వస్తుంటారు. మేడారం, లక్నవరం, దామెరవాయిలోని రాకాసి గుహలు, తిలకించుటకు వస్తున్నారు. ఈ వాగు వద్దకు రాగానే ప్రయాణం ప్రాణాంతకం అవుతుందం టున్నారు. వందలాది ఇసుక లారీలు నిత్యం ఓవర్ లోడ్‌తో ఈ హైవే రోడ్డు వెంబడి పోతున్నాయి. అధిక బరువు వలన రోడ్డు పగిలిపోయి పాడవ్వడం, జలగలంచ వాగుపై రోడ్డు దీనికి సమీపంలోని మొండ్యాలతోడు కల్వర్ట్ కూడా కూలింది. తాత్కాలిక మరమ్మతులు చేయించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అడపా దడపా కురిసిన వర్షాలకు రోడ్డంతా కొట్టుకుపోయింది. ఎప్పుడు కూల్తుందో తెలియని పరిస్థితి ఉంది.

జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, వాళ్ళ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా అధికారులు కూడా ఏటూరునాగారం, భద్రాచలం వెళ్ళినట్లు అయితే ఏజెన్సీ ప్రాంతంలోని తాడ్వాయి, మంగపేట, వాజేడు ఏరియాలకు వెళ్ళినట్లు అయితే కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులు కూడా జలగలంచ వంతెన మీద నుండే ప్రయాణిస్తుంటారు. అక్కడికి రాగానే ఎలాగో ఒకలాగా వంతెన దాటి వెళ్తుంటారు. కానీ ప్రయాణికుల కోసం పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. రాత్రి సమయంలో అయితే వాహనాలు అడవిలో ఆగాల్సిందే. గంటలు తరబడి, పిల్లా పాపలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## గడప గడపకు బిఆర్ఎస్ నేతల ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు పవ్వు స్వరూప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు వివరించారు. మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజా రిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. బిఆర్ఎస్ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు అక్కపాక పద్మ, ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి బందారు సుధాకర్, మాజీ సర్పంచ్ తీర్థాల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దినేష్, యూత్ అధ్యక్షులు నడిపొట్టు సది, అల్లం శంకర్, ప్రశాంత్, మంథని సమ్మయ్య, మంత్రి నర్సయ్య, మంథని కుమార్, మంథని రాజయ్య, అక్కపాక బానయ్య, నక్క రాజయ్య, విశ్వరాం కార్యక్రమంలోఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఖమ్మంపల్లి యువకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన వేల్పుల కార్తీక్, గొర్రె శ్రీకాంత్, స్వామి, అజయ్, శ్రీకాంత్, భరత్, ప్రవీణ్, గొర్రె స్వామి, యశ్వం త్‌లు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో వారు గురువారం బిఆర్ఎస్‌లో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎంపిటిసి అల్లం తిరుపతి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దినేష్ ఉన్నారు.

# ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దు

**- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దని, ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని రాములపల్లి, వెంగళాయిపేట, శాలపల్లి, లింగాపూర్ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర, ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె పకృతి వనాలు అందుబాటులోకి తెచ్చమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ అమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న. జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్



రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి, నంచర, నందగిరి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు, మంత్రి వేణుగోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనంద్, కోరుకంటి రాజేశ్వర్ రావు, తోట శ్రీనివాస్, చిన్నం తిరుపతి, తోట మోహన్ రెడ్డి, సాయిని రవి, అన్నెమల్ల కాంతయ్య, సుంకరి మమత రవి, ఆరెల్లి లక్ష్మీరాజం, తోడేటి లోకేష్ యాదవ్, నామ సురేందర్ రావు, పూల్లూరి సత్యనారయణ, మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గంధ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, జానీ పాష, వెంకట్ రెడ్డి, వెల్మ సత్యనారయణ రెడ్డి, కాశెట్టి విరేశం, రహీం, పెద్ది సంతోష్, పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, షేక్ షఖీల్, సోల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నా ఒక్కగానొక్క కొడుకు.. ఈ నెల 30వరకు మీ చేతిలో పెడుతున్న

**- మూడోవ తేది నుండి నియోజకవర్గ భారాన్ని ప్రణవ్ చేతిలో పెడుతా.. ప్రణవ్ తల్లి పద్మశ్రీ**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** నాకు ఉన్న ఒక్కగానొక్క కోడుకును క్రమశిక్షణతో చదివించాను.. అమెరికాకు వెళ్లి ఏంఎస్ చేసాడు. హైద్రాబాద్‌కు తిరిగివచ్చాడు. అమెరికాలో కన్న, హైద్రాబాద్‌లో కన్న సింగాపూర్, హుజురాబాద్‌లోనే ప్రజల్లో మనవత విలువలు.. సొదరభావం అన్ని కలగలి స ఉన్నాయని, హుజురాబాద్‌లోనే ఉండాలనిపిస్తుందని మా కుటుంబంలో మా అందరికి నచ్చజెప్పి మీ అందరికి సేవ చేయడానికి నా కొడుకు వచ్చాడు. నాకు గర్వంగా ఉంది. నా బిడ్డకు రాజకీయాలు అంతగా తెలియవు.. కుట్రలు, కుతంత్రాలు అంతకన్న తెలియవు.. నా కొడుకును మీ సేవకు అప్పగిస్తున్న మీరు చంపుకుంటారో.. సాదుకుంటారో.. మీకే వదిలేస్తున్న.. అంటూ జమ్మికుంట విజయభేరి సభకు ఆశేంగా తరలివచ్చిన ప్రజలతో ఒడితల ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ విజ్ఞప్తి చేయడం అందరిని ఆకట్టుకున్నది. సింగాపూర్ రాజేశ్వర్‌రావు మనమడిగా.. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించాడు. మా కుటుంబం 60 సంవత్సరాలుగా ఉన్న మచ్చలేని కుటుంబం మాది నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యం. నిన్నటి వరకు గ్రామాలలో ఇంటింటికి మాత్రమే ప్రచారం చేసా... జీవితంలో మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద సభలో మీ అందరి ముందు మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ఓటర్లందరు ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి ఆశీర్వదిచండి.. నా బిడ్డను నియోజకవర్గ ప్రజల సేవకే.. వదిలిపెడుతానని ఆ తల్లి ఓటర్లను వేడుకుంది. హుజురాబాద్‌లో మార్పు రావాలి.. ఇంత కాలం ఇక్కడ నాయకులు, వారి కుటుంబాలే బాగుపడ్డాయి. డిసెంబర్ 3వ తేది నుండి ఇక్కడ ప్రజలు గెలవాలి.. మీ అందరి కుటుంబాలు బాగుపడాలని ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ ఓటర్లను విజ్ఞప్తి చేసారు. పద్మశ్రీ తన కొడుకును గెలిపించమని ప్రాధేయపడ్డ తీరు మహిళ ఓటర్లను ఎంతగానో ఆకర్షించింది.

# మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకరావాలి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంచి మన కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ స్థానిక జాతీయ సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లకు పిలుపునిచ్చారు. గురువారం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం తొలిమెట్టు సాముహిక కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించిన లేఖలను కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల



చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్యలు సంయుక్తంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిల్ల రాజేందర్, గట్టయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ శాతం పోలింగ్ జరిగిన ప్రాంతాల్లో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో గత ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ జరిగిన ప్రాంతాల్లో స్వీప్ ఆధ్వర్యంలో మెప్మా మహిళలకు, బిఎల్‌వోలకు, సిబ్బందికి ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ యాస్మిన్ బాషా సూచనలతో జిల్లా స్వీప్ అధికారి కె.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్వీఫ్ జిల్లా అధికారి కె.లక్ష్మినారాయణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా జిల్లాకో ఆర్డినేటర్ సునీత, స్వీప్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మెప్మా టిఎంసి రజిత, బిఎల్‌వోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ అధికారి కె.లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైందని అందుకే అర్హులైన వారందరు తమ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మెప్మా మహిళలు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం, సక్షమ్, సి




విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్‌ల డౌన్‌లోడ్, 1950 తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఇంటింటా త్వరితగతిన పంపిణీ చేయాలని ఈ సందర్భంగా బిఎల్‌వోలకు సూచించారు.

# బంగారు తెలంగాణ కేసిఆర్‌తోనే సాధ్యం

**- కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ పతనం ఖాయం**

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కోట్లాది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపు దాల్చాలంటే కేవలం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక ఎన్టీపీసీ లేబర్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కాంట్రాక్ట్ కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచారని, వారి సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్టు కార్మికులు ముందు భాగానా నిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. కాగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కార్మికుల వేతన ఒప్పందంనకు కృషి చేశానని తెలిపారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా కార్మిక హక్కుల డిమాండ్ల కోసం ఎన్టీపీసీ యాజమాన్యంతో ఉద్యమించానని ఆయన అన్నారు. సత్యాగ్రహ దీక్షను సైతం చేపట్టానని ఆయన తెలిపారు. ఆ సమయంలో జెఏసి నాయకులు తనకు మద్ధతుగా నిలిచిన విషయం ఆయన గుర్తు చేశారు. కార్మికుల వేతనాల పెంపుదల, ఏరియల్స్ అమలు కాకపోతే డిసెంబర్ 3వ తేదీన తర్వాత కార్మికులతో సహా ఉద్యమంలో పాల్గొని, ఎన్టీపీసీ ఉత్పత్తికి ఆటంకం చేస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ విధంగానైతే ఒక తాటిపైకి వచ్చారో అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్‌కు మద్ధతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. నా జీవితం ప్రజా సేవకే అంకితమని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మూడో నెంబర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఎన్‌వి.రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, జెఏసి ఫోరం నాయకులు ఇజ్జగిరి భూమయ్య, చిలుక శంకర్, నాగభూషణం, లక్ష్మణ్, నాంసాని శంకర్, చందర్, రాజమల్లయ్య తదితరులున్నారు.

# ప్రజల కోసం కాదు స్వప్రయోజనాల కోసమే పార్టీని మారారు

**- ప్రభుత్వ పథకాలతో పాటు స్వంతగా సేవలు అందిస్తా - బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదువులు అనుభవంచి ఎన్నికల సమయంలో పార్టీకి ద్రోహం చేసేవిధంగా కొంతమంది నాయకులు వారి సా ్వర్థ ప్రయోజనాల కోసం పార్టీని మారారని అలాంటి వారితో పార్టీకి నష్టమేమి ఉండదని నియోజకవర ్గ ప్రజల కోసం ప్రభుత్వ పథకాలతో పాటు తాను స్వంతగా సేవాకార్యక్రమాలు అందిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. గురువారం మంథని మండలంలోని విలోచవరం, పోతారం, ఉప్పట్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజల కష్టాలను అవసరాలను తీర్చలేదని బిఆర్ఎస్ పార్ ్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని తాను పదవులు ఇస్తే దానిద్వార కోట్లు సంపాదించుకుని ఎని ్నకల సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఎంపిపి పదవికాపాడుకోవటానికి తాను ఎంపిటిసిలతో మాట్లాడి ఒప్పిస్తే నేడు తనపైన మాట్లాడుతున్నారన్నారను. సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎను ్నకుంటే మంథని ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని మళ్లీ తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. .తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు. నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కా ం గ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డుఉన్న వారిపైన కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను అధికారంలోకి రాగానే అమలు చేస్తూ తాను స్వంతగా కొని ్న సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కేంద్రంగా ఏడాదికోకసారి పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంథని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల అవసరాలు తీర్చే ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందన్నారు. ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దత్తత విధానంపై అవగాహన సదస్సు

**- చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకునేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ కృషి**
**- జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి**




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్‌లోని క్రిష్టియన్ కాలనీలో గల శిశు గృహంలో దత్తత తీసుకున్న, దత్తత కోసం ధరఖాస్తులు చేసుకున్న తల్లిదండ్రులకు గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ .. దత్తత కోసం ధరఖాస్తులు చేసుకున్న తల్లిదండ్రులు ఓపికగా ఉండి పిల్లలను చట్ట ప్రకారం పొందాలని, దాని కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందని అన్నారు. దత్తత పొందిన తల్లిదండ్రులు, పిల్లలను ప్రేమతో పెంచుకోవాలని సూచించారు. దత్తత కోసం ధరఖాస్తులు చేసుకునేటప్పుడు వయస్సు, ఆరోగ్యం, తదితర అంశాల పత్రాలతో ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తులు చేయాలని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిని బట్టి 2 నుండి 3 సంవత్సరాల వరకు పిల్లలు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్, ధనలక్ష్మి, డీసీపీవో శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో.ఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ విభాగం పీవోఎన్ఐసీ తిరుపతి, ఎల్‌సీపీవో రాజు, శిశు గృహ మేనేజర్ తేజస్వని, సుఖీ లక్ష్మి, సోషల్ వర్కర్ రమేష్, రాజేష్, బాల సదానందం సూపరింటెండెంట్ సంతోషి, కీర్తి, స్వప్న, రమ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టీం పుష్పలత, ప్రియాంక పిల్లల గృహాల నిర్వహకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ దళిత పక్షపాతి అని చెప్తూనే దళిత వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు

**- డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు భారత రత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్**
**- బిఎస్‌పి చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్, కుమారుడు పునీత్‌పై అక్రమ కేసులు**
**- తెలంగాణలో బిఎస్‌పి అధికారంలోకి వస్తే యూపి ప్రభుత్వం తరహా వంటి పథకాలు అమలు చేస్తాం - మహనీయులు కలలు కన్న రాజ్యాన్ని నిర్మిస్తాం**
**- సమ సమాజ స్థాపనకై కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఎస్‌పి**
**- బిఎస్‌పి అధినేయిత్రి మాయవతి బెహన్ జీ**





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిఎస్‌పి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కెసిఆర్ దళిత వ్యతిరేకి అని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి బెహన్ జీ అన్నారు. దళితుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం వారిని చిన్న చూపు చూస్తూ, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తూ, రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అణిచివేతకు గురైన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు వచ్చాయని అన్నారు. మండల కమీషన్ సిఫారస్సులు అమలు చేయాలని దేశ వ్యాప్తంగా మాన్యశ్రీ కాన్షిరాం ఉద్యమం చేయడం వల్లే ఓబిసిలకు విద య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దకా కయని అన్నారు. 1989లో మొదటి సారి తాను ఎంపీగా గెలిచాక నాటి విపి సింగ్ ప్రభుత్వం తనకు కేంద్ర మంత్రి పదవీ ఇస్తానంటే మంత్రి పదవి వద్దు, మండల కమీషన్ అమలు చేయాలని విపి సింగ్ ప్రభుత్వం మెడల్ వంచి దేశంలో మండల్ కమీషనర్ సిఫారస్సులను అమలు చేయించామని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు భారత రత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. బిఆర్.అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షిరాం చనిపోతే కనీసం సంతాప దినం ప్రకటించలేదని, కాంగ్రెస్‌ను ఓడించాలని అన్నారు. దేశంలో బిఎస్‌పి అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ సెక్టార్‌లో రిజర్వేషన్లు లేవని అన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఓబిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పాలనలో బహుజన వర్గాలకు న్యాయం జరగలేదని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం దక్కలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితుల పక్షాన పోరాడుతున్నట్లు బయటకు కనిపిస్తున్నా, కెసిఆర్ మాత్రం దళిత వ్యతిరేకని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంతలా పాలిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. చట్ట సభల్లో మహిళలకు కల్పించిన 33శాతం రిజర్వేషన్లలో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం దళితుల పక్షపాతి అని చెప్తూనే దళిత వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌పై, అతని కుమారునిపై పునీత్‌పైపోలీసులు అక్రమంగా తప్పుడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. దేశంలో లంచగొండితనం పెరిగిపోయిందని అన్నారు. యూపిలో బిఎస్‌పి నాలుగు సార్లు అధికారంలోకి వచ్చి భూమి లేని పేదలకు భూమి పంచి, లక్షలాది మంది యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. తెలంగాణలో కూడా బిఎస్‌పి అధికారంలోకి వస్తే అటువంటి పథకాలు అమలు చేసి బహుజన మహనీయులు కలలు కన్న రాజ్యాన్ని

## పోరాడి సాధించుకున్న తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకుందాం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నామని,తిరిగి బారాసా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.వైఎస్సార్ తెలంగాణ పార్టీ ధర్మపురి నియోజకవర్గ మహిళా కో ఆర్డినేటర్ బర్ల మమతా యాదవ్‌తో పాటు మరికొందరు మహిళలు గురువారం మంత్రి సమక్షంలో బాసారా పార్టీలో చేరారు.అలాగే ధర్మారం మండలం నాయకపు తాండా గ్రామానికి చెందిన బారాసా నాయకులు రవినాయక్,బాల నాయక్‌ల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు,ధర్మపురిలోని బారాస పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో బారాసా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రతి ఒక్కరికి వివరించాలని వారికి సూచించారు.



## నేటి నుండే ఇంటి వద్ద ఓటింగ్

**- రిటర్నింగ్ అధికారి ఎస్.రాజేశ్వర్**



**కోరుట్ల, ప్రభాతవార్త:** 80సంవత్సరాల వయస్సు దాటిన పోలింగ్ స్టేషన్‌కి వచ్చి ఓటు వేయలేని వ్యక్తులకు, వికలాంగులకు తేది 24రోజు ఉదయం 7గంటల నుండి ఇంటి వద్ద నుండే ఓటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రాజేశ్వర్ అన్నారు. ప్రస్తుత శాసన సభ ఎన్నికల షెడ్యూల రాగానే అందరు బీఎల్ఓలుపై విభాగానికి చెందిన ఓటరులకి ఫారం -12డీలో సమాచారం అందించి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మొదటి ఐదు రోజుల్లో ఆసక్తి కలిగిన, అర్హులైన వద్ద నుండి వారి సమ్మతి పత్రములు స్వీకరించామని, వారిలో 383మందిని అర్హులుగా గుర్తించారన్నారు. 20రూట్ల ద్వారా 20మంది పోలింగ్ అధికారుల బృందం, ఒక్కో బృందంలో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఒక పోలీస్ అధికారి, ఒక మైక్రో అబ్జర్వర్, ఒక వీడియో గ్రాఫర్, సంబంధిత బూత్ లెవల్ అధికారితో కూడిన 6సిబ్బంది ఉంటారన్నారు. అధికారులు సంబంధిత రూట్లలో ఓటర్ యొక్క ఇంటింటికి సాయంత్ర 5గంటలలోపు తిరిగి పోస్టర్ బ్యాలెట్ ద్వారా రహస్య పద్దతిలో ఓటు స్వీకరించి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేస్తారన్నారు. 24వ తేదిన పోలింగ్ పూర్తి కానిచో 25వ తేదిక నిర్వహించబడుతుందన్నారు.

కరీంనగర్ వార్త

## ఘనంగా సీ సర్కిల్ ఫుడ్ కోర్టు ప్రారంభం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** నగరంలోని కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీ సర్కిల్ ఫుడ్ కోర్టును చిన్నారి తనిష్కరెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు బద్ధం దీపక్‌రెడ్డి, ఉట్కూరి రామకృష్ణారెడ్డి, విల్సన్ తేంద్ర, కుచనపల్లి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ .. నగర వాసులకు రుచికరమైన టిఫిన్స్, చైనీస్, శాండ్విచ్, ఛాట్, కాఫీ, సోన్ ఐస్ క్రీమ్, కాన్సెప్ట్‌తో పలు వెరైటీ స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక హంగులతో ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెట్రో నగరాలకు ధీటుగా తమ ఫుడ్ కోర్టులో పలు వెరైటీల ఫుడ్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కోర్డు నిర్వాహకులతో పాటు సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికే పట్టం కట్టండి... కారు గుర్తుకే ఓటేయండి

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్దే గుర్తించి అభివృద్ధికే పట్టం కట్టండి..నన్ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. గురువారం మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ తండా, ఓబులాపూర్, సంగేం శ్రీరాంపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, పాత దాంరాజ్‌పల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రజలు భారీ ఎత్తున హాజరై మంగళహారతులతో, డప్పు వాయిద్యాలతో సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు.కాగా స్థానిక బంజారా మహిళలలో కలిసి డా.సంజయ్ నృత్యం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ మాట్లాడుతూ గత తొమ్మిదన్నర ఏళ్ళల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామాల్లో తాగు నీరు, సిసి రోడ్లు, క్రీడా మైదానాలు, స్మశాన వాటికలు, పెన్షన్లు, నిరంతర విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం సహాయనిధి, రైతు బంధు, రైతు భీమా, ఋణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడని తెలిపారు. 60సం.లు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో రైతులు పంట సాగుకు నీరు, కరెంట్ లేక పనికోసం వలసలు వెళ్ళిన రోజులున్నాయని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి మోడీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని మహిళలకు జనధన్ బ్యాంక్ ఖాతాల్లో వేస్తానని చెప్పి మోసం చేశారాన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం, నిరుద్యోగులకు ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టారాన్నారు. బిజెపి అభ్యర్థి ఎంపిగా గెలిచిన నాలుగున్నర సం.లలో ఒక్క సారి కూడ రానివాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చి గెలిపిస్తే అదిచేస్తా...ఇది చేస్తానని గొప్ప గొప్ప ప్రసంగాలు ఇస్తున్నారాని ఇట్టి మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పది సం.లుగా సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేశారాని ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయా పార్టీల నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా ఒక్కగానొక్క కొడుకును 30 వరకు మీ చేతిలో పెడుతున్న..

**- మూడోవ తేది నుండి నియోజకవర్గ భారాన్ని ప్రణవ్ చేతిలో పెడుతా.. ప్రణవ్ తల్లి పద్మశ్రీ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నాకు ఉన్న ఒక్కగానొక్క కొడుకును క్రమశిక్షణతో చదివించాను.. అమెరికాకు వెళ్లి ఏంఎస్ చేసాడు. హైద్రాబాద్‌కు తిరిగివచ్చాడు. అమెరికాలో కన్న, హైద్రాబాద్‌లో కన్న సింగాపూర్, హుజురాబాద్‌లోనే ప్రజల్లో మనవత విలువలు.. సొదరభావం అన్ని కలగలి స ఉన్నాయని, హుజురాబాద్‌లోనే ఉండాలని పిస్తుందని మా కుటుంబంలో మా అందరికి నచ్చజెప్పి మీ అందరికి సేవ చేయడానికి నా కొడుకు వచ్చాడు. నాకు గర్వంగా ఉంది. నా బిడ్డకు రాజకీయాలు అంతగా తెలియవు.. కుట్రలు, కుతంత్రాలు అంతకన్న తెలియవు.. నా కొడుకును మీ సేవకు అప్పగిస్తున్న మీరు చంపుకుంటారో.. సాదుకుంటారో.. మీకే వదిలేస్తున్న.. అంటూ జమ్మికుంట విజయభేరి సభకు ఆశేశంగా తరలివచ్చిన ప్రజలతో ఒడితల ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ విజ్ఞప్తి చేయడం అందరిని ఆకట్టుకున్నది. సింగాపూర్ రాజేశ్వ ర్‌రావు మనమడిగా.. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించాడు. మా కుటుంబం 60 సంవత్సరాలుగా ఉన్న మచ్చలేని కుటుంబం మాది నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యం. నిన్నటి వరకు గ్రామాలలో ఇంటింటికి మాత్రమే ప్రచారం చేసా... జీవితంలో మొట్ట మొదటిసారిగా ఇంత పెద్ద సభలో మీ అందరి ముందు మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ఓటర్లందరు ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి ఆశీర్వదిచండి.. నా బిడ్డను నియోజకవర్గ ప్రజల సేవకే.. వదిలిపెడుతానని ఆ తల్లి ఓటర్లను వేడుకుంది. హుజురాబాద్‌లో మార్పు రావాలి.. ఇంత కాలం ఇక్కడ నాయకులు, వారి కుటుంబాలే బాగుపడ్డాయి. డిసెంబర్ 3వ తేది నుండి ఇక్కడ ప్రజలు గెలవాలి.. మీ అందరి కుటుంబాలు బాగుపడాలని ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ ఓటర్లను విజ్ఞప్తి చేసారు. పద్మశ్రీ తన కొడుకును గెలిపించమని ప్రాధేయపడ్డ తీరు మహిళ ఓటర్లను ఎంతగానో ఆకర్షించింది.

# హుజూరాబాద్ వార్త

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మద్ధతుగా పలు గ్రామాల్లో ముమ్మర ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, గ్రామ సర్పంచ్ నీలకుమార్ ల నేతృత్వంలో మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాగా మామిడాలపల్లి, హిమ్మత్ నగర్, ఎలబాక తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా గురువారం ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డితో పాటు ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుంది

**- ఆచార్య కొదండరాం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుందని ఆచార్య కొదండరాం అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలన నిరుద్యోగ, సంక్షోభం అనే అంశంపై ప్రొఫెసర్ ఆచార్య కొదండరాం మాట్లాడుతూ యువతకు ఉద్యోగం అనేది సామాజిక మార్పుకు చోదక శక్తి లాంటిదని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలని, ఉద్యోగ కల్పనను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నేడు తెలంగాణలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రుల కూలీ జీతాల మీద బ్రతుకు దెరువు ఉంటుందన్నారు. తల్లిదండ్రులు డబ్బులు పంపక పోతే ఉద్యోగాలు రాక వారి బాధలు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి యువత ఈ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి కేసీఆర్ ను గద్దె దించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ కల్పనతో పాటు నిరుద్యోగ భృతి ఇస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అరికెళ్ళ స్రవంతి, జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, అడ్వకేట్ కొత్తూరు రమేష్, అడ్వకేట్ శ్రీనివాస్ లతో పాటు అభిమానులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## మడిపల్లిలో కౌశిక్ రెడ్డికి మద్ధతుగా భారీ బైక్ ర్యాలీ..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామం, శాంతినగర్ కాలనీలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఇంటింటికి తిరుగుతూ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు బండి నాగరాజు, బెంబూరి సురేష్, గంగారపు ప్రదీప్, వడ్లూరి అనిల్, ఎండి రహమాన్, ఎండి. ఫారూక్, పంజాల ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత ఆలయంలో ఘనంగా ఏకాదశి వ్రతం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో గురువారం సాయంత్రం గురువారం ఏకాదశి వ్రత కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. సుమారు 100కుపైగా మహిళా భక్తులు ఏకాదశి వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కొక్కరికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసిన వేదికపై నవగ్రహాలు స్థాపన చేసి కలశ, గణపతిపూజ అనంతరం వ్రత కథను వినిపించారు. ఆలయప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మతో పాటు సిరిసిల్ల, రామశర్మ, శ్రీధర్, రమణ తదితరులు వైదిక క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం, ఉద్యాపన కార్యక్రమం, అన్న ప్రసాద వితరణ జరుగునని నిర్వాహకులు తెలిపారు.

## కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8వ వార్డు మారుతి నగర్ కాలనీలో, 20వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మద్ధతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, 7వ వార్డు కౌన్సిలర్ పొనగంటి సారంగం, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పృథ్విరాజ్



చిగురుమామిడి, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్‌ల ఆదేశాల మేరకు సామాజజిక ఉద్యమకారులు చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన విలాసాగరం పృథ్విరాజ్‌ను మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎస్‌హెచ్‌ఆర్‌సీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ ప్రకటించారు. వీరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ విది విధానాలను జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్ళాలని జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ సూచించారు. తనపై నమ్మకం ఉంచి, పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు పృథ్విరాజ్ కృతజ్ఞతలు తెలిపాడు.

# సవాల్‌కు జవాబు రావాల్సిందే ... కెసిఆర్‌ను నిలదీసిన మక్కాన్‌సింగ్ ?

ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై విచారణ జరిపించి దోషులను ఎందుకు శిక్షించలేదు ? నిరుద్యోగులు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడితే మనం ఎందుకు ? రామగుండంను బొందలగడ్డగా ఎందుకు చేశావు ? కాంట్రాక్టు కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదు ? ప్రభుత్వ పథకాలు బంధువులకు ఇస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది ? సింగరేణి కార్మికులు తాగడానికి మిషన్ భగీరథ నీరు ఎందుకు ఇస్తలేవు ? రామగుండంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు నిర్మించలేదు ? రామగుండంలో ఒక్కరికి కూడా మూడెకరాల స్థలం ఎందుకు ఇవ్వలేదు ? బాధ్యత గల ఒక ప్రజాప్రతినిధి ఇంకొక నియోజక వర్గంను ఎందుకు దత్తత తీసుకుంటారు ? సిరిసిల్ల, సిద్ధిపేట గజ్వేల్‌కు సిఎస్ఆర్ నిధులు ఎందుకు తరలిస్తున్నారు ? అన్న అనేక ప్రశ్నల వర్షం కురిపించారు కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్. రామగుండం ప్రజల పక్షాన ఒక కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఆవేదనతో అడుగుతున్న ప్రశ్నలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహించి సరైన సమాధానాలు చెప్పాలని ఆయన ప్రదానంగా డిమాండ్ చేశారు.

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం నియోజక వర్గం బిఆర్ఎస్ పరిపాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రామగుండం కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసి ఆర్‌ను బహిరంగంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన గోదావరి ఖనిలోని ఒక ప్రైవేట్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని పట్టణానికి ఎన్నికల ప్రచారానికి వస్తున్న కెసిఆర్‌ను ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీకు తెలియవర్చాలనే సదుద్దేశ్యంతోనే ఈ ప్రశ్నలు మీ దృష్టికి తీసుస్తున్నానని, ప్రతి నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి తీరాలని ఆయన సిఎం కెసిఆర్‌ను అడిగారు.




బహిరంగంగా రామగుండంలో తలెత్తిన వంద ప్రశ్నలలో కొన్ని ప్రధానమైనవి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరిఖని పట్టణానికి వస్తున్న సందర్భంగా ఆయన దృష్టికి తీసుకు వస్తున్నానని, తన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి తీరాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోని ఖనిజ సంపదపై వస్తున్న వందల కోట్ల రూపాయల నిధులు ఒక ముఖ్యమంత్రిగా మీరు ఈ నియోజక వర్గంలో సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులు ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారో వివరంగా తెలియజేయాలని ఆయన కోరారు. ఇక్కడ పర్యావరణాన్ని విధ్వంసం చేసిన కారణంగా అందుకు పర్యావరణ సమతుల్యత కోసం ప్రభుత్వం వెచ్చించిన నిధులు మీరు ఈ ప్రాంతంలో చేయాల్సిన నిధులు ఇతర ప్రాంతాల అభివృద్ధి కోసం వినియోగించడానికి ఆ నిధులు వినియోగించడం ఏ మేరకు న్యాయమో ఒక సారి ప్రజలకు తెలియజేయాలని మక్కాన్‌సింగ్ కోరారు. అలాగే రామగుండం నియోజక వర్గం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం చేయగా, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎల్లంపల్లి కేంద్రంగా నిర్మించిన ఎత్తిపోతల పథకం కోసం నిర్మాణం చేసిన 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న తోటపల్లి, మల్లన్న సాగర్, నల్ల పోచమ్మ ప్రాజెక్ట్ తదితర ప్రాజెక్ట్‌ల ద్వారా ఇక్కడి నుంచి తాగునీరు, సాగునీటి అవసరాల కోసం ఇక్కడి నీరు తరలించడం బాగానే ఉంది కానీ మా రామగుండంలోని కార్మికులకు కనీసం త్రాగడానికి నీరు ఇవ్వరు, ఇక కనీసం ఒక ఎకరాకు కూడా సాగునీరును ఇవ్వకపోవడం ఏమిటని ఆయన సిఎంను ప్రశ్నించారు. అనేక సమస్యలతో ఈప్రశావళిని రూపొందించిన మక్కాన్‌సింగ్ తన సవాల్‌కు జవాబు కావాలని ప్రదానంగా కోరుతున్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పెద్దెల్లి ప్రకాష్ తేజశ్విని, పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, పి.చంద్రయ్య, చుక్కల శ్రీనివాస్, బొంతల లచ్చన్న తదితరులున్నారు.

# దోపిడీ పాలన కొనసాగిస్తున్న బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి

**- రామగుండం**
**కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దోపిడీ పాలన కొనసాగిస్తున్న బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో బుధవారం రాత్రి సిపిఐ, ఎఐటియుసి జనరల్ బాడీ సమావేశంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధం బాబుతో కలిసి రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ఈ సారి ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బి.శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ల అధ్యక్షులు కిసాన్ నాయక్, గడ్డం తిరుపతి, అనుము రాములు, చక్రపాణి, మార్క రాజు, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, హరిహరన్, అరుణ్, నరేష్, అప్సర్, శ్రీనివాస్, కుమార్, సంపత్, రమేష్, సునీత, భారతి, స్వర్ణలత, కళావతి, స్వరూప తదితరులున్నారు.

# సిఎం కెసిఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో శుక్రవారం జరుగనున్న సిఎం కెసిఆర్ భరోసా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు భవన కార్యాలయాలతోపాటు రామగుండం అభివృద్ధికి ఎంతగానో సహకరించిన అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్ అని, రామగుండం ప్రజలు అఖండ స్వాగతం పలకాలని ఆయన కోరారు. ఈ భారీ బహిరంగ సభకు రామగుండం ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనున్న సిఎం కెసిఆర్‌కు రాబోయే ఎన్నికల్లో మద్ధతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నగర రామగుండం ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, నాయకులు కౌశిక హరి, మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు తదితరులున్నారు.



## పెద్దపల్లి వార్త



# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామంలో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాం కల్పించిన హక్కని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రజలు కూడా సహకరించాలని, ఎన్నికల వేళ గొడవలకు పాల్పడిన, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ టెంట్ హౌస్ యూనియన్ అధ్యక్షులు వెలిసోజు రమణా చారి అధ్యక్షతన యైటింక్లయినన్ కాలనీ టెంట్ హౌస్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకురాలు తిప్పరవేని స్వరూప, సదానందం కూడా బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆదేపు శ్రీనివాస్, నేతుల రాజయ్య, ఎండి.జియావుద్దీన్, బుస్స నగేష్, బోర్లకుంట సాగర్, మల్లేష్, వంశీ, లింగమూర్తి, శ్రీనివాస్, కనకయ్య, శేఖర్, శ్రీనివాస్, నరేష్, జగన్, మహేష్, మురళీకృష్ణ, సతీష్, అనిల్, చందు ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ బిసి సెల్ ముఖ్య అధికార ప్రతినిధి జిట్టవేన ప్రశాంత్, కుమార్, శంకర్ తదితరులున్నారు.

# దొరల గడీల పాలన వద్దు..ఇందిరమ్మ రాజ్యం రావాలి

**- తెలంగాణ పాటను గడీలో తాకట్టు పెట్టిన రసమయి**
**- కాంగ్రెస్ విజయబేరి సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

తిమ్మాపూర్, ప్రభాతవార్త.





తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం టోల్ ప్లాజా దగ్గర గురువారం నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ విజయబేరి సభకు ఈయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి కి డీసీసీఅధ్యక్షుడు, మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాయకురాలు సోనీయగాంధీ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సిద్దిపేటలో ఉన్న కేసీఆర్ తర్వాత కరీంనగర్, మహబూబ్‌నగర్, తర్వాత గజ్వేలకు చేరాడని, ఇప్పుడు గజ్వేల్ ప్రజలను కూడ మోసం చేసి కామారెడ్డికిపారిపోయాడని అన్నారు. తాను తన కుటుంబం కోసం ఆలోచించే కేసీఆర్ పదేళ్ళలో తెలంగాణను అప్పుల పాలుజ ేశారన్నారు. బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నాడని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో రెండు చోట్ల గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను బొంద పెట్తారని రేవంత్‌రెడ్డి అ న్నారు. కామారెడ్డి భూము లపై కన్నేసిన కేసీఆర్ ఇప్పుడు అక్కడి నుండి పోటీ చేస్తున్నారని అన్నా రు. అదీస్టానం ఆదేశాల మేరకు తాను కేసీఆర్ పై పోటీ చేస్తున్నట్లు తెలి పారు. ఆయన ఫాంమ్ హౌజ్ కట్టుకుండు ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, కేసీఆర్ నకిలి రూపాయి నోటు లాంటివాడు. నకిలి నోటు జేబులో ఉన్న దాని విలువ ఉండదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దింపిఇందిరమ్మ రాజ్యం తెస్తామని అన్నారు. దొరల పాలన తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. పాటను రసమయి గడీలో బందీ చేసిన రసమయి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉన్నది మూడు అడుగులు ..కానీ ఆరుఅడుగులు దునుకుతారని ఎద్దేవా చేశారు. రసమయి ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. తెలంగాణ పాటను రసమయి దొరల గడీల తాకట్టు పెట్టిండని ఆరోపించారు. ఉద్యమకారుడని రెండుసార్లు గెలిపిస్తే రసమయి కేసీఆర్‌కు బానిసలా పని చేస్తున్నాడని, నియోజక వర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ కు తాకట్టు పెట్టడని ఆరోపించారు.

# మారుతున్న సమీకరణాలు, పుంజుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ

**- ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వ్యక్తిగతంగా పెరుగుతున్న ఇమేజ్**
**- హ్యాట్రిక్ దిశగా అడుగులు, గెలుపు పక్కా అంటున్న ఒడితెల అభిమానులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త





అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. నువ్వా నేనా అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్ మరోసారి విజయం దిశగా అడుగులు వేస్తూ హ్యాట్రిక్ విజయం తప్పదని ఒడితెల అభిమానులు అంటున్నారు. ఇప్పటికే వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలనలు పెరుగడమే ఇందుకు నిదర్శణం. ముఖ్యంగా ఒడితెల సతీష్‌కుమార్ వ్యక్తిగత ఇమేజీకి ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకుంటున్నారు. సున్నితమైన వ్యక్తిత్వంగా పేరున్న సతీష్‌కుమార్ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత మరోసారి విజయాన్ని తప్పక అందిస్తుందనే భరోసా పార్టీ శ్రేణుల్లో ఉన్నదని అంటున్నారు. హుస్నా బాద్ నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా మూడవ సారి అవకా శాన్ని ఇవ్వాలంటూ గ్రామ గ్రామానా బీఆర్ఎస్ పార్టీ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వంత పార్టీలో నుండి కూడా కొంత మంది నాయకులు ఇతర పార్టీలోకి వలసలు వెళ్ళడంలో గల కార ణాలు కనుక్కుంటూ అంత ర్మథనంలో పడిన బీఆర్ ఎస్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ కార్యకర్తల్లో పట్టు సడల కుండా పార్టీ అధిష్టానం అన్ని నిర్ణయాలు వేగ వంతం చేస్తు కార్యకర్తల్లో మనో బలాన్ని నింపు తుంది. పది సంవత్సరాల పరిపాలనలో అందించిన అభి వృద్ధి పనులతో బాటు 2023 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చటానికి మరోస్తారి అధికారాన్ని ఎమ్మెల్యేగా అవకాశాన్ని ప్రజలు తప్పకుండా ఇస్తారని బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. చిగురుమామిడి మండలంలో బుధవారం రోజున నిర్వహించిన ఆర్దిక శాఖ మంత్రి హరీష్‌రావ్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నాయకుల్లో, కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. వివిధ గ్రామాల నుండి వందలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి రావడం బీఆర్ఎస్ పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

## బిఆర్ఎస్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేరిక

**మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, తెలంగాణ ఉద్యకారుడు, వార్డు సభ్యుడు దేవేందర్‌తో పాటు 20మంది ముఖ్య కార్యకర్తలు ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీమంత్రి, ఎన్నికల మ్యానిఫేస్టో కమిటీ ఛైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్, కందుగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన పాస్టర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని దుర్గానగర్‌లో గురువారం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ క్రైస్తవ పాస్టర్లతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై గత 25 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు మన ప్రాంతానికి ఉద్యోగాలు చేసుకోవడానికి వచ్చే వారు కానీ ఇప్పుడు ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే తీసుకు వచ్చాడని ఆరోపించారు. దోపిడీ పాలన చేస్తున్నాడని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశా అని గొప్పలు చెప్పడమే తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు చేపడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. గోదావరిఖని లక్ష్మినగర్‌కు చెందిన వంగ లక్ష్మిపతి గౌడ్‌ను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. అదేవిధంగా స్థానిక తిలక్‌నగర్‌కు చెందిన తాళ్ళూరి పవన్ కుమార్‌ను పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆయన నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. రామగుండంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపు కోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈసంద ర్భంగా డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మావోయిస్టులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. సంఘ విద్రోహులపై, వివిదాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరూ కూడా అనవసరపు అల్లర్లకు పాల్పడవద్దని, అట్టి కేసులు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎన్నికల ను ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా సహకరి ంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు మ్యాక అభినవ్, రాజ్‌కుమార్, ప్రొబేషనరీ ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## జైవీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన తల్లి, భార్య

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని కుందూరు జైవీర్‌రెడ్డి తల్లి కుందూరి సుమతి, భార్య అనుశ్రీలు గురువారం హాలియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, అన్నెపాక శ్రీను, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాతే అరుణసత్యనారాయణరెడ్డి, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మురళి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హాలియా మున్సిపాలిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



హాలియా మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్‌బాబా గురువారం బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ సీఎల్‌పీ నేతకుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జానారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అద్యాక్షులు మజహార్ మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోపిశెట్టి సైదులు, షేక్ అన్వరుద్దీన్, దుబ్బా అనిల్, ఎడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై దాడి హేయమైన చర్య : కెవీపీఎస్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్ధిగా పోటీ చేస్తున్న దళిత నిర్యోగ యువతీ శిరీష(బర్రెలక్క)పై జరిగిన దాడి హేయమైన చర్య అని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో వయోజనురాలైన నిరు ద్యోగ దళిత యువతీ స్వేచ్చగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అభ్యర్ధి కుటుంబ సభ్యులపై బౌతిక దాడుల ద్వా రా భయబ్రాంతులకు గురి చేసి దళిత యువతిని పోటీలో లేకుండా చేయాలని ప్రయ్నుంచడం శోచనీయ మన్నారు. నిరు ద్యోగ యువతీకి ప్రజల్లో వస్తున్న అదరణను చూసి బౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త



అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని సామాజిక వేత్త సుదీర్ బిక్కుమల్ల, అత్తిలి వినయ్‌కుమార్, నవీన్, వినోద్‌లు అన్నారు. సివియర్ డిజబులిటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కత్తుల బాలక్రిష్ణ అధ్యక్షతన 25 మంది వికలాంగులకు రూ.2 వేల విలువచేసే నిత్యావసర సరుకులను కండరాల క్షిణత, వెన్నుముఖ బాదితులు, తీవ్రమైన వైకల్యం కలిగిన వికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. చిన్నకొండూరుకు చెందిన నెల్ల పారిజాత ఉపాది కోసం రూ.7 వేల విలువచేసే కుట్టు మిషన్ అందించారు. ఈ కార ్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రణయ్, వినోద్, దీపు తదితరులున్నారు.

## దళిత బహుజనుల అభ్యున్నతి కెసిఆర్‌తోనే సాధ్యం..

– పెండెం ధనుంజయ్ నేత

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

దళిత బహుజనుల అభు ్యన్నతి కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్‌గౌడ్,పెండెం ధనుంజయ్‌నేత అన్నారు. గురువారం వారు మండలంలోని అనేక గ్రామాల్లో దళిత బహుజనుల కుటుంబాలను కలిసి మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్ ్టి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళితబంధు, బిసిబంధు, కళ్యాణలక్ష్మి, చేనేతబంధు, చేనేత మిత్రతోపాటు పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో దళిత బహుజననాయకులను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అనేక అడ్ ్డంకులను సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దళిత బహుజనులకు సామాజికన్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిఎస్పీ పార్టీనుంచి బిఆర్ఎస్‌లో చేరిన పి.హరీష్,పి.సురేష్,ఈరవూరి జనార్ధన్,తీగల రమేష్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేయాలి

చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లు ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. గురువారం చండూరులో జరిగిన బూత్ ఇన్చార్జులు , గ్రామశాఖ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ టియు జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడినడ, ఎత్తపు మధుసూదర్‌రావు, బిఎస్ రెడ్డి, పెండ్యాల గీత, నల్ల లింగయ్య, నందికొండ నర్సి రెడ్డి, చొప్పరి వెంకన్న, మాధగోని వెంకటేశం, జక్కల రవీందర్, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు,పాండు ,దాసరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎని ్నకల్లో భాగంగా మర్రిగూడ మండలంలోని సరంపేట, లెంకలపల్లి ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజుగౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు వరకాల వెంకటేష్, సంగెపు గిరి నేత, నర్సి యాదవ్, నక్క రవి, సీనియర్ నాయకులతో కలిసి గురువార ం సరంపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాజుగౌడ్ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి ఒక్కరు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన వేడుకున్నారు.



## వట్టిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామం నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు మెండు దీపికారెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సుమారు 50 మందికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 22న క్యాంపు కార్యాలయంలో మరో 60 మందికి పైగా పార్టీలో చేర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జడ్పీటీసీ ఏవిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పానగంటి వెంకన్నగౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిక

– సిపిఐ పార్టీకి రాజీనామా

– గులాబి కండువా కప్పి ఆహ్వానించిన కూసుకుంట్ల

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

మండలపరిధిలోని దుబ్బకాల్వ గ్రామ ఉపసర్పంచ్ కొండ వెంకన్న,వార్డు సభ్యులు జహీరా,ఫాతిమా,లతీఫ్,కోఆప్షన్ సభ్యులు దోటి రాధిక రవి,కొండ నరేష్ సిపిఐ పార్టీకి రాజీనామా చేశారు.గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వీరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగాఉపసర ్పంచ్ కొండ వెంకన్న మాట్లాడుతూ అభివృద్ధికి ఆకరి ్షతులై బిఆర్ఎస్ పార్టీలోకి వచా ్చమన్నారు.మునుగోడు మరింత అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే కారు గుర్తుపై ఓటువేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార ్య క్రమంలో మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్,దుబ్బాక సర ్పంచ్ సాదు భిక్షం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గుంపుల, భీమరపల్లి గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు, గౌడ సంఘం సభ్యులు సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లయ్య, శ్రీపతి కుమార్, మాజీ వార్డు మెంబర్ బండారి ఐలయ్య, కోసున లక్ష్మణ్, సర్వకుమార్, సర్వ సతీష్, కోసనవేణు, బండారి శ్రీను, పాండు రాజుల శ్రీను, సుధాకర్, నాగపురి శివ, సర్వ సంతోష్, పోలోజు శంకర్, నానుమాల సంపత్, తాళ్ళపల్లి రమేష్, పెద్ద రవి, ఊరుగొండ చిన్న రవి, ముదస్తూ సరోత్తం, వద్దూరి కుమార్, దుర్గం శ్రీను, మామిడి వెంకటేష్, హమాలీ సంఘం బ్యాచ్ రేవెల్లి సంపత్, దుగ్యాల శ్రీను, దుగ్యాల వెంకటేష్, రాజేష్, సతీష్, చిటి గట్టయ్య, బొబ్బిలి సదయ్య, సొత్కు ఓదెలు, ఆరెపల్లి రామస్వామి, తిరుపతి, మల్లేష్, రాకేష్, బండి సమ్మయ్య, తిప్పారపు శ్రీను, రాజయ్య, సదయ్య, బత్తిని సారయ్య లతో పాటు భీమరిపల్లి గ్రామానికి చెందిన యువత అధిక సంఖ్యలో పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికి అండేలా చూపిన ఘనత కేసీఆర్ కే దక్కిందని పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని, బిఆర్ఎస్ పార్టీని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, జడ్పిటిసి గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్, మండల యూత్ అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్, సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, సర్పంచ్ కల్లెపల్లి కవిత రవి కుమార్, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, సేనవేని మొండయ్య, రాపర్తి మల్లేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు రామ్ రెడ్డి, మాట్ల రాజయ్య, సదయ్య, మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్, ఉప సర్పంచ్ గట్టు మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు మడ్డి శ్రీనివాస్, రాజుల కిషన్, యూత్ బొమ్మక నరేష్, నాయకులు గాదం శ్రీనివాస్, బొమ్మ అశోక్, మద్రి కుమార్, కోసున సదానందం, ఇట్టేం శ్రీనివాస్, ఇనుముల గణేష్, సర్వ సంపత్, మ్యాదరి సంపత్, గోవింద్ రెడ్డి, సాగర్ల లింగయ్య, మేకల రాములు, బండారి రమేష్, బండారి తిరుపతి, సూత్రాల లింగయ్య, బండారి మల్లయ్య, నాడెం వెంకన్న, చందర్ రావు, గందం బుచ్చయ్య, బాపురావు, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రీ అండ్ ఫేయిర్ ఎలక్షన్‌లో పోలీసుల పాత్ర చాలా కీలకం

ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలి

స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ.. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాలపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైనదని,ఆ ఎన్నికల ప్రక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని,ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు,పోలింగ్ సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎన్నికల సందర్భంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ బసచేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి పటిష్టమైన బందోబస్తు కేంద్ర బలగాలు వినియోగంపై తగు సూచనలు సలహాలు చేశారు.పోలింగ్ కేంద్రాలలో సంబందిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.జిల్లాలో ఎన్నికల నియామావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని,నగదు,మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్,నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహిస్తూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ భీంరావ్, డిఎస్పిలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, రవీంద్రరెడ్డి,డివి రంగారెడ్డి, ఎస్‌బి, సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :

ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ గురువారం పరిశీలించారు. సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి, గంగారం, అయ్యగారిపేట, ఎన్టీఆర్‌నగర్, స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి మండలం, వంగా ముత్యాల బంజర్, జిల్లా పరిపరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిపాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కనీసం మౌళిక సదుపాయాల కల్పనలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆయన అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో పేయింటింగ్ వేయించాలని, టాయిలెట్స్‌లో వాటర్ ఉండాలని, టాయిలెట్లకు సంబంధించిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పేయింటింగ్ కొరకు ఇంటీరియర్‌కు రాయల్ వేమర్షన్, ఎక్స్‌టీరియర్‌కు అఫెక్స్ ఆల్టిమా పేయింట్ వాడాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, ఖమ్మం పంచాయతీ రాజ్ సూపరింటెండ్ ఇంజనీర్ (ఎస్సీ) చంద్రమౌళీలకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలలో కావా ల్సిన వెలుతురు వచ్చేలా లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రహరి గోడపై ఓటర్లకు అవగాహన కల్పిం చే పేయింటింగ్‌లు చిత్రీకరించాలని, కొత్తగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్‌లు నిలువు పనులు పూర్తి చేసి వాడుకలోకి తేవాలని ఆయన అధికా రులకు సూచించారు. ఒకే లోకేషన్‌లో ఎక్కువ కేంద్రాలు ఉన్న చోట క్రౌడ్ మేనేజ్మె ంట్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పోలి ంగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఓటరుకు సమా చార స్లిప్‌లు అందజే యాలని, ఓటర్ స్లిప్ తీసుకున్నట్లు రసీదు తీసుకోవాలని సి. విజిల్ యాప్‌పై అవగాహన కల్పించి డౌన్‌లోడ్ చేయించాలని కెలెక్టర్ విపి. గౌతమ్ పై అధికారులకు సూచించారు.

**జ్యోతి నిలయంలో ఈవీఎంలు పరిశీలించిన కలెక్టర్ :**

సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ఎన్నికలకు సంబంధించిన ఇవిఎం, వివిప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ తనిఖీ చేశారు. బ్యాలెట్, యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కలెక్షన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచి ంచారు. కమిషనింగ్ ప్రక్రియలో చేయాల్సి న, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కమిషనింగ్‌కు హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను, కమిషనింగ్ ప్రక్రియను గమని ంచాలని ఆయన అన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సామాగ్రి అంతా పరిశీ లించి సామాగ్రి అంతా చేరుకున్నది, లేదని అడ్రస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలని, పేపర్ షీల్లు చూసుకోవాలని, రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, రిషెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని, బస్సుల పార్కింగ్, కదలికలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ విపి. గౌతమ్ సూచించారు.

# ఎన్నికల వేళ శాంతి భద్రతలే కీలకం

**- పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్‌మిశ్రా**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 - ప్రభాతవార్త:

ఎన్నికల వేళ శాంతిభద్రతలు అత్యంత కీలకమని పోలింగ్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాల యంలోని మినీ సమావేశ మందిరంలో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతు ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలే అత్యంత కీలకమని సమస్యాత్మక కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీపంలో వ్యక్తులు గుమికూడకుండా 144 సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. ఓటును వినియోగి ంచుకున్నవారు అక్కడే వేచి ఉండకుడా తిరిగి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ల సమీపంలో ప్రజలు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలన్నారు. అనుమతి కలిగిన గుర్తింపు కార్డుదారులను మాత్రమే అనుమతించాలన్నారు. ఈవీఎంలను పోలీస్ బందోబస్తుతో తరలిం చాలన్నారు. పోలింగ్ స్టేషన్‌కు వచ్చిన మెట 'రియల్స్' భద్రత విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులు, 80యేళ్ల పైబడిన వయోవృద్ధుల హోం ఓటింగ్ గురించిన వివరాలను తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, కేంద్రాల ఆవర ణలో శాంతిభద్రతల పర్యవేక్షణకు సీసీటీవీలను ఏర్పా టు చేయాలన్నారు. పోలింగ్ నిర్వహణలో వచ్చే వదంతులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టా లన్నారు. అసత్య కథనాలు, వార్తలపై తక్షణమే స్పందించాలన్నారు. అప్ర మత్తత, సమస్యల పట్ల అవగాహనతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్లు మన అతిథులుగా భావించి స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఎన్నికల నిర్వహణపై డిజిటల్ ప్రజెంటేషన్‌లో వివరిస్తూ.. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 9,66,439 మంది ఓటర్లకు 1098 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిల్లో పట్టణ ప్రాంతాల్లో 181, గ్రామీణ ప్రాంతాల్లో 917 కేంద్రాలున్నాయన్నారు. మొత్తం కేంద్రాలు 701 లోకేషన్లలో ఉన్నాయని, వీటిల్లో 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 659 పోలింగ్ కేంద్రాల లోపల, 269 కేంద్రాల వెలుపల పరిశీలనకు సిద్ధం చేశామన్నారు. ఎపిక్ (ఓటరు) కార్డుల పంపిణీ పూర్తి చేశామని, పంపిణీ చేయని కార్డులను బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేశామన్నారు. 11 కార్డు దారులు చిరునామాల్లో నివాసం ఉండకపోవడం అందించలేకపోయామన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో నిర్వహణకు ప్రక్రియకు 125శాతం 2435 బ్యాలెట్ యూనిట్లు, 125శాతం 1790 కంట్రోల్ యూనిట్లు, 140శాతం 1777 వీవీప్యాట్స్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. పీవోలు 1313, ఏపీవోలు 1313, ఓపీవోలు, 2626, సూక్ష్మ పరిశీలకులు 306 మందిని నియమించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌళిక సదుపాయా లను కల్పిస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్‌లో ఓటు వినియోగానికి వచ్చే దివ్యాంగులు, వయో వృద్ధులకు వీల్‌చైర్లను రిటర్నింగ్ అధికారులకు పంపించామన్నారు. జిల్లాలో 5421, ఇతర జిల్లాలో ఓటుహక్కు వినియోగానికి 2586 పోస్టల్ బ్యాలెట్లను జారీ చేశామన్నారు. సీవిజిల్ యాప్‌కు వచ్చిన 191 ఫిర్యాదుల్లో 98 పరిష్కరించామని, 93 ఫిర్యాదులను ఉపసంహరించుకున్నారన్నారు. సువిధ యాప్‌లో 1380 అనుమతులకు దరఖాస్తులు వచ్చాయని వాటిలో 932కు అనుమతులిచ్చామని, 330 తిరస్కరించామని, 30పురోగతిలో ఉన్నాయని, 16వాటికి అను మతులు రద్దు చేశామని, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గతంలో పోలింగ్‌శాతం తక్కు వగా నమోదైన ప్రాంతాల్లో అవగాహన పెంచ ేందుకు కళాజాత, స్వీప్ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈసీఐ నిబంధనల పర్య వేక్షణకు 16ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వేలెన్స్, 21 వీఎస్‌టీ, 5వీవీటీ, 5అకౌ ంటింగ్, 5 సహాయ వ్యయపరిశీలన బృందాలను ఏర్పాటు చేశామన్నా రు. పోలింగ్ నిర్వహణకు 138కార్లు 13 మిని బస్సులు, 210 బస్సులు, 10 క్లోజ్డ్ కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. 3వతేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు నియోజకవర్గాల వారిగా కేంద్రాల ఏర్పాటు, సి బ్బంది, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

# రైతులను అన్నివిధాలుగా ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది

## బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డు ఇచ్చే పరిస్థితిలో లేదు

## ఆరుగ్యారెంటీ పథకాలతో అందరిని ఆదుకుంటాం

## కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతులను అన్నివిధాలుగా అండగా ఉండి వారిని ఆదుకోవటం జరుగుతుందని పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడ కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలంలోని అన్‌సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన వారు ఇందిరమ్మ ఇండ్లలో నివాసం ఉంటూ కాంగ్రెస్‌పార్టీని విమర్శించటం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న కొత్తగా ఎవరికి రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 9రకాల నిత్యవసర సరుకులు బంద్ చేశారన్నారు. రేషన్‌దుకాణాలు కేవలం బియ్యం దుకాణాలుగా మారాయన్నారు. రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ది సంక్షేమం దరిచేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అవినీతి మయమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్ట అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. అదేవిదంగా కాం గ్రెస్ ప్రభుత్వంలో సబ్సిడీ ఇచ్చే విదంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటంచిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం అందించటం జరుగుతుందన్నారు. ఇల్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించటం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇంటిస్థలం, యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల వరకు భరోసా కార్డును అందిస్తుందన్నారు. నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. విద్యుత్ సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంటుతో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూఉ చేసిందని ఆయన అన్నారు. మంథని నియోజకవర ంలో ప్రభుత్వం లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుద్వార మంథని ప్రాంత ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారని ముఖ్యంగా రైతులు తమ భూములు కోల్పోయి నష్టపోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డితో పాటు మడలంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





మంథని వార్త

# ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి




మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని ఓడేడ్ గ్రామసర్పంచ్ బక్కారావుపైన మహాముత్తారం మండలం మీనాజీపేటలో బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డితో పాటు అతని అనుచరులు ఇనుపరాడ్లతో దాడి చేయటాన్ని ప్రజాస్వామ్య వాదులందరు ఖండించాలని మంథని మండలం ఉప్పట్ల గ్రామ సర్పంచ్ బడికెల నర్సయ య్య, పర్స శ్రీనివాస్, నగేష్ కోరారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచ్‌పైన బిఆర్ఎస్ నాయకులు దాడిచేయటం హేయమైన చర్యఅని వారు అన్నాను. సర్పంచ్‌పైన దాడిచేయటం పద్దతి కాదన్నారు. సర్పంచ్‌లు తమ ఆస్థులుఅమ్ముకొని గ్రామాభివృద్ది కోసం కష్టపడుతున్నారని వారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర ్పంచ్‌లకు అన్యాయం జరుగుతుంటే తాము ఆపార్టీని వీడి బయటకు వచ్చామన్నారు. ఓడేర్‌సర్పంచ్ బక్కారావుపైన దాడిచేసిన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నాగుల రాజయ య్య, నాయకులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు దాడిచేసి సర్పంచ్ బక్కారావును పరామార్శించిన శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని ఓడేడ్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు బక్కారావుపైన బిఆర్ఎస్ నాయకులు దాడిచేసి తీవ్రంగా గాయపర్చటంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బక్కారావును ఇదే దాడిలో గాయపడ్డ ఆయన బార్య పద్మక్కను బుధవారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామార్శించారు. ఈ సందర్బంగా ఆయన ఆరోగ్య గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బక్కారావుకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఎన్నికల్లో ఓటమి భయంతో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపైన దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు, కాంగ్రెస్ నాయకులు సంయమనంతో ఉండి ఓటు ద్వార తమ తీర్పు చెప్పాలన్నారు.

# శ్రీధర్‌బాబు విజయం కోసం సిద్దివినాయకుని దేవాలయంలో పూజలు

## ముంబాయిలోని మంథని ప్రాంత వాసులతో సమావేశం



మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఘనవిజయం సాధించాలని కోరుతూ మంథని ఎంపిపి కొండ శంకర్, డివిజన మీడియా ఇంఛార్జీ ఇనుముల సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్ గురువారం ముంబాయిలోని శ్రీసిద్దివినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలుల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముంబాయిలో నివాసం ఉంటున్నవారిని కలుసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో మంథనికి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని అభ్యర్థించారు. ముంబాయిలో మంథని మండలంలోని దుబ్బపల్లి, బెస్తెపల్లి, గ్రామాలకు చెందిన వారిని వారు కలుసుకున్నారు. అదేవిధంగా హాజీబాబా దర్గాలో సైతం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో శాంతియుత వాతావర్ణం నెలకొనాలంటే కాం గ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయం సాధించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ బూడిద మల్లేష్, పర్శ శ్రీనివాస్, కిషన్‌నాయక్‌తో పాటు ముంబాయికి చెందిన మంథని వాసులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ టెండర్‌పై హైకోర్టు స్టేటస్‌కో

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అంతా అనుకున్నట్లే అయింది. సిద్దిపేట పామా యిల్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యవహారం కోర్టుకు చేరిం ది. రెండు ప్రఖ్యాత నిర్మా ణ కంపెనీల మధ్య టెండర్ విషయంలో సాగుతున్న భీకర పోరు బుధవారం కీలక మలుపు తిరిగింది. దీనికి సంబంధించిన సమ గ్ర సమాచారాన్ని ప్రభాత వార్త ఇప్పటికే వెల్లడిం చింది. ఎల్-1 గా టెండర్‌లో నిలిచిన జాఫ్రో వారికి కాకుండా.,పనులను ఎల్-2 లో ఉన్న మరో ప్రియునిక్‌కి కట్టబెట్టే ప్రయత్నాలు సాగుతు న్నాయంటూ బాధిత కంపెనీ వారు అనుమానించడం ఈ క్రమంలో వివాదం రాజుకోవడం.,రైతుల సొమ్ము ఆదాచేయాలని సంఘాలు ముందుకు రావడం ఇదంతా జరిగింది. దీంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారని వార్త ముందే చెప్పింది. ఇదే నిజమైంది. తెలంగాణా హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్: 32295/2023 మీద వ్యాజ్యం దాఖలుకాగా.,గౌరవ జస్టిస్ నాగేష్‌భీంపాక టెండర్ ప్రక్రియపై తాత్కాలిక స్టేటస్‌కో విధించారు. 24.11.2023 వరకూ ఈ ఉత్తర్వు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి విచారణ సాగుతుంది. ఎంత కాలం సాగుతూ ఉంటుందో అదంతా న్యాయ పరిధిలోని అంశం. కాకపోతే ఈలోపు అర్జంట్‌గా ఇద్దరిలో ఎవరికో ఒకరికి టెండర్ ఇచ్చేయడం.,పనులు మొదలైపోవడం మాత్రం ప్రస్తుతానికి పెండింగ్‌లో పడ్డట్లే.



# కమాన్‌పూర్ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లిపల్లిలో నిర ్వహించిన ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి అవగాహన కలి ్పంచారు. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు, సింగిల్‌విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



# వాల్గొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా కార్తీక మాస ఉత్సవాలు

**- ఘనంగా నిర్వహించబడుతున్న కార్తీక పౌర్ణమి వేడుకలు**
**- 26న కన్నుల పండుగగా లక్ష దీపోత్సవం**
**- తిలకించేందుకు భారీగా పలు జిల్లాల నుండి తరలివస్తున్న భక్తులు**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** జగిత్యా జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఏకైక అతిపురాతన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని గోదావరి నది తీరాన ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం. ప్రసిద్ధి గాంచిన రామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్న తరుణంలో ఈనెల 22 నుండి కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై 26వరకు ఆలయకమిటి ఆధ్వర్యంలో పురోహితులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 26న పౌర్ణమి సందర్భంగా లక్ష దీపాలతో వివిధ ఆకృతులలో లక్ష దీపోత్సవ సేవను కన్నుల పండుగగానిర్వహించి మహిళ భక్తులు శివ, కేశవుల ఆశీస్సులు పొందుతారు. కాగా నేడు కార్తీక శుద్ధ త్రయోదశి సందర్భంగా ఆలయంలో ఉదయం 8గం.ల నుండి శ్రీరామలింగేశ్వర స్వామి వారికి రుద్రార్చన, బిల్వార్చన, మారేడుకాయల సమర్పణ, మహానీరాజన, మంత్రపుష్పాదులు, సాయంత్రం 6గం.లకు తులసీ కళ్యాణం తులసీ దళాలతో శ్రీరామచంద్రుల వారికి సహస్ర నామార్చన, సాముహిక కుంకుమార్చన నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేయనున్నారు. రేపు అనగా ఈనెల 25 శనివారం రోజున కార్తీక శుద్ధ చతుర్ధశి సందర్భంగా శ్రీ సీతారామచం ద్ర స్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు ఆష్టోత్తరశత కళశ స్నపనములు నిర్వమించబడును. సాయంత్రం గోదావరి మాతకు విశేష పూజలు జరిపి నక్షత్రహారతి ఇచ్చి స్వామి వారికి పుష్పయాగం చేయబడును. అలాగే ఈనెల 26 ఆదివారం రోజున కార్తీక శుద్ధ పౌర్ణమి సందర భంగా ఆలయంలో లక్ష దీపోత్సవ సేవలో భాగంగా దీపాలంకరణ సేవ చేయబడును. అనంతరం అఖండ దీపం, దీప స్థంభ స్థాపన, మహా హారతి నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ చేయబడును. వాల్గొండ గ్రామంలోని అతి ప్రాచీనమైన విశిష్ట క్షేత్రం-తీర్థరాజం, గోదావరి తీరంలో శ్రీరామచంద్రమూర్తి నివాస స్థానంగా పేరు గాంచిన ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో లక్ష దీపోత్సవ సేవ నిర్వహించడం మన పూర్వజన్మ సుకృతం. మానవుడు తన జీవితంలో తమసు ్స నుండి జ్ఞాన జ్యోతి వైపు ప్రయాణానికి ప్రయత్నించడమే ఈ జ్యోతి స్థాపన ముఖ్యోద్దేశ్యమని పురోహితులు తెలిపారు. కాగా భక్తులు, ప్రజలు సమీప జిల్లాలైన కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మహరాష్ట్ర తదితర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి లక్షదీపోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటి సభ్యులు, పురోహితులు కోరుతున్నారు.

**లక్ష దీపోత్సవంకు అన్ని ఏర్పాట్లు పూర్తి :** చిలివేరి లక్ష్మి రమేష్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటి సభ్యురాలు, అతిపురాతన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని గోదావరి నది తీరాన ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26న నిర్వహించనున్న లక్ష దీపోత్సవంకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆయా జిల్లాల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశాం. భక్తులు ఆధిక సంఖ్యలో తరలి వచ్చి లక్ష దీపోత్సవ సేవలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందండి.

## ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీని
# పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** ఓటర్లను చైతన్యపరచడంతో పాటు పోలింగ్ రోజు ఓటరు సులువుగా పోలింగ్ కేంద్రానికి చేరుకునే దిశగా ఎన్నికల సంఘం రూపొందించిన ఓటరు సమాచార స్లిప్పుల డోర్ టూ డోర్ పంపిణీని జిల్లా కేంద్రంలోని మంకమ్మతోటలో నిర్వహించగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ మున్సిపల్ స్వరూపారాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్

**- ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే.. - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి**



**ఓదెల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్టం సంక్షేమంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి సృష్టం చేశారు. గురువారం ఓదెల మండలంలోని గుంపుల, భీమరిపల్లి, కొమిరె, అబ్బిడిపల్లి, నాంసానిపల్లి, గోపరపల్లి, హరిపురం గ్రామాలలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి గ్రామ గ్రామాన మహిళలు మంగళ హారతులతో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాలలో గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అదే విధంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి సిఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో భీమరపల్లి గ్రామపంచాయతీని కొత్తగా ఏర్పాటు చేసి నూతన భవనాన్ని కూడా మంజూరు చేయడం జరిగిందని అబ్బిడి పల్లె నుండి కొమిరె గ్రామం వరకు తారు రోడ్డు మంజూరు చేశామని గ్రామాలలో మరింత అభివృద్ధి పనులు చేస్తారన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మె పరిస్థితిలో లేరన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడ కూడా కేసీఆర్ అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్, జిల్లాకో ఓ మెడికల్ కాలేజ్ లాంటి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు 3వేల రూపాయలు, రైతు బంధు, 16వేల రూపాయలకు పెంపు ప్రతి ఇంటికి భీమా సౌకర్యం, 5 లక్షల భీమా అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, కేసీఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షలు గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరుతో పాటు అనేక పథకాలతో ప్రజలను ఆదుకునే బాద్యత బిఆర్ఎస్ ప్రభుత్వంది అన్నారు. అలాగే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రాబోయే ఎన్నిల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్పిటిసి గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్, మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, సర్పంచులు తిప్పారపు చిరంజీవి, కల్లెపల్లి సరిత రవి, ఓజ్జ కోమలత శ్రీనివాస్, కర్క మల్లారెడ్డి, గుండేటి మధు యాదవ్, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ చదువు శ్రీనివాస్ రెడ్డి, గట్టు మహేష్, రాపర్తి మల్లేశం, ఉప్పు సంపత్ కుమార్, మట్ల రాజయ్యా, చెనవేన మొండయ్యా, పలకల నరసింహ రెడ్డి, మాట్ల సదయ్యా, జంగ మధు, అంతటి కొమురయ్యా, భీమ నర్సయ్యా, మిట్టపల్లి రాజయ్యా, సాతురి మధునయ్యా, రంగు రాజు, ముత్యాల తిరుపతి, తొట్ల సతీష్ యాదవ్, చదువు ఉమాదేవి, జీడి శివ, రాజు, మనోహార్ రెడ్డి, మాధవి, మల్లిఖార్జున దేవస్థాన ధర్మకర్త రాపర్తి మల్లేశం, వార్డు సభ్యులు జక్కుల మల్లయ్యా, శ్రీమంతుల వీరబ్రహ్మం, పలకల రాంరెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసి లు, భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారిణి పమేలా సత్పతి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని పమేలా సత్పతి అన్నారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన హోం ఓటింగ్‌లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందని, అందులో భాగంగానే 80సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు వారి పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఓటు వేయ్యవల్సిన అవసరం లేకుండా వారి ఇంటి వద్దకే ఎన్నికల అధికారులు వచ్చి వారి ఓటును తీసుకునేలా సౌలభ్యాన్ని కల్పించిందని ఆమె పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఇతర వికలాంగులు, వృద్ధుల కొరకు వీల్ చైర్లను, ప్రత్యేక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. మనం ఓటును సంపూర్ణంగా సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న ఏర్పాట్లను గమనించి, ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం బోర్నపల్లి గ్రామం సైదాపూర్ రోడ్డులో ఉండే 83 సంవత్సరాల వృద్ధురాలు వర్దినేని చిలుకమ్మ హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసకోగా వారి ఇళ్ళ వద్దకు ఎన్నికల సిబ్బందితో కలిసి స్వయంగా వెళ్లి జిల్లా ఎన్నికల అధికారి హోంఓటింగ్ ఏ విధంగా చేయాలనే విషయాన్ని వివరించడంతో పాటు ఓటు ప్రాధాన్యాన్ని వారికి, వారి కుటుంబసభ్యులకు వివరించారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికలలో పోటీ చేసే 22మంది అభ్యర్థుల కొరకు సిద ం చేయబడిన 763 బ్యాలెట్ యూనిట్లు, 381 కంట్రోల్ యూనిట్లు, 427 కమిషనింగ్, మాక్ పోలింగ్ కార్యక్రమంను జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పోలింగ్ రోజు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం ఆధేశాల మేరకు కల్పించాల్సిన సౌకర్యాల కొరకు ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్దంగా ఉండాలని అధికారులను ఆధేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపల్ నిర్మల, శంకరపట్నం తహసిల్దార్ అనుపమరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం

**- ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలన్నది సిఎం కెసిఆర్ ధ్యేయం**
**- సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్ వన్**
**- అభివృద్దిని చూసి ఓటేయండి - నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేస్తా**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ వైద్యంతో పాటు ప్రతి ఒక్కరు చదువుకోవాలని గురుకులాలు ఏర్పాటు చేశారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ అంగడి బజార్‌లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అంగట్లో తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేయబోయే మేనిఫెస్టోను తెలుపుతూ, బీద మధ్య తరగతి ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. బిఆర్ఎస్ ప్రభుత్వం 1.60 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా 1001 గురుకులాలను కొత్తగా ఏర్పాటు చేశామని అన్నారు. గురుకులాల్లో 6.50 లక్షల మంది పేద మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజి, ఉపాధి, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగం, సంక్షేమంలో ఎంతో అభివృద్ధి చెందింది. ఉద్యమంలో పాల్గొన్న నాయకులను కెసిఆర్ గుర్తించి ఎంపిలను చేసిండు ఎమ్మెల్యేలను చేసిండు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లను చేసిండన్నారు. బిజెపి పక్కా బిసి వ్యతిరేక పార్టీ అని, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర బిజెపిదని, నేడు బిసి ముఖ్యమంత్రి పేరుతో ప్రచారంకు దిగుతున్నరని, దీన్ని ఎవరూ నమ్మరన్నారు. ఏండ్లుగా ప్రజా జీవితంలో ఉన్న జీవన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకునిగా మారాడు. సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఊహించని అభివృద్ధి చెందిందని, మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగుతాయని కారుగుర్తుకు ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలన్నారు.